# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) శుక్రవారం12 జులై 2024 పేజీలు : 12

Digital Edition


## డేటా సైన్స్ తో ప్రజా రవాణా వ్యవస్థ పటిష్టం

### ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా రవాణా సేవలు



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::**

డేటా సైన్స్ ను ఉపయోగించుకుని ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా పటిష్టం చెయొచ్చని డేటా సైన్స్, మెషిన్ లర్నింగ్ ప్రముఖ నిపుణులు శరత్ కాటిపల్లి అన్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలను అందించడంతో పాటు టీజీఎస్‌ఆర్టీసీ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు డేటా విశ్లేషణ దివ్య ఔషధంలాగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ బస్ భవన్ లో లీడర్ షిప్ టాక్స్ లో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 'ప్రజా రవాణా వ్యవస్థలో డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ వినియోగం' అనే అంశంపై శరత్ కాటిపల్లి ప్రసగించారు. ప్రతి రోజు సగటున 55 లక్షల మందిని తమ బస్సుల్లో టీజీఎస్‌ఆర్టీసీ గమ్యస్థానాలకు చేర్చడం గొప్ప విషయమని అన్నారు. వారి ప్రయాణ డేటాకు అనుగుణంగా రియల్ టైంలో మెరుగైన రవాణా సేవలను అందించవచ్చని చెప్పారు. మెసేజ్, మెసేంజర్, మెకానిక్స్, మెషినరీ అనే 4ఎం కాన్సెప్ట్ తో సంస్థను ఉన్నతస్థాయికి ఎలా తీసుకువెళ్లోచ్చో వివరించారు. సాంకేతికతలో వస్తోన్న మార్పులను అందిపుచ్చుకుంటూ ప్రయాణికులకు సంతృప్తికర సేవలను అందించే తీరును తన అనుభవంతో ఉదాహరించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు.తెలంగాణకు చెందిన శరత్ కాటిపల్లి.. కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ డిగ్రీని అమెరికాలో చేశారు. అలాగే, ప్రముఖ స్టాన్ ఫర్డ్ యూనివర్శిటీలో డేటా సైన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ కోర్సును అభ్యసించారు. అనంతరం మల్టీ నేషనల్ సంస్థలైన లెక్స్ మార్క్, జీఏపీ ఐఎన్సీ, ఐబీఎం గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్, హెచ్ఎస్బీసీ, అమెజాన్ లాంటి సంస్థల్లో డేటా సైంటిస్ట్ గా విధులు నిర్వర్తించారు. జేపీ మోర్గాన్ కార్పొరేట్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ సంస్థకు చీఫ్ డేటా ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సంస్థ లూషియా ఏఐకి అడ్వైజర్ గా కొనసాగుతున్నారు. డేటా సైన్స్ ను వినియోగించుకుని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు టీజీఎస్‌ఆర్టీసీ కసరత్తు చేస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలకు జీవనాడిలాగా డేటా సైన్స్ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతమైన సేవలందించేందుకు డేటా విశ్లేషణను వినియోగించుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వజర్ విజయపుష్ప, సీపీఎం ఉషారాణి, సీఎంఈ వెంకన్న, తదితరులతో పాటు వర్చ్ వల్ గా ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి హైదరాబాద్ కు తెచ్చింది ఏం లేదు

మంత్రి పొన్నంఆగ్రహం



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:**

హైదరాబాద్ ఈమేజ్ ని డ్యామేజ్ చేసేలా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నంఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డి మాటలను ఖండిస్తున్నానని అన్నారు. హైదరాబాద్కి ఆయన ఏం తెచ్చారని ప్రశ్నించారు. గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ గాంధీభవన్లో మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ నగరాన్ని బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేశాయని ధ్వజమెత్తారు. తెలంగాణకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రి కాగానే హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా కలిశానని తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని.. ఆయన పెద్ద అసమర్థుడని విమర్శలు చేశాడు.

## ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చేసింది. ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమావేశాల నిర్వహణపై గురువారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీలో రివ్యూ నిర్వహించారు.తెలంగాణ సమావేశాల నిర్వహణపై గురువారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అసెంబ్లీలో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లు రామచంద్రనాయక్, ఆది శ్రీనివాస్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## ఇక ఆర్టీసీ బస్సు లో డిజిటల్ చెల్లింపులు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్




తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి గుడ్ న్యూస్ డిజిటల్ చెల్లింపులతో బస్ టికెట్లు ఇచ్చేలా ఆర్టీసీ గ్రేటర్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గూగుల్ పే, ఫోన్ పేతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా టికెట్లు జారీ చేయనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.అయితే తెలంగాణ వ్యాప్తంగా కాకుండా ముందుగా హైదరాబాద్ సిటీ బస్సుల్లో ఈ డిజిటల్ చెల్లింపులను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఐటిమ్స్ (ఇంటెలిజెంట్ టికెట్ ఇష్యూ మిషన్)లో లేటెస్ట్ సాఫ్ట్వేర్ అప్డేట్ చేశారు. ప్రయాణికులు గూగుల్ పే, ఫోన్పే, పేటీఎం, డెబిట్, క్రెడిట్కార్డులతో పాటు ఇతర డిజిటల్ చెల్లింపుల ద్వారా టికెట్లు పొందవచ్చు. ఇప్పటికే బండ్లగూడ డిపో పరిధిలో ఆర్టీసీ అధికారులు ఐటిమ్స్ న్ను ప్రయోగాత్మకంగా పరిశీలించారు.ఐటిమ్స్ వినియోగంపై కండక్టర్లకు పూర్తి స్థాయిలో ట్రెనింగ్ ఇవ్వడంతో పాటూ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ఎలాంటి సమస్యలు వస్తున్నాయనే విషయాన్ని అధికారులు గుర్తిస్తున్నారు. ప్రస్తుతం దిల్సుఖ్నగర్-పఠాన్చెరు (218) మార్గంలో ఐటిమ్స్ డిజిటల్ పేమంట్ల ద్వారా టికెట్లు జారీ చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు

## నేతన్నలు ఇన్నాళ్లకు గుర్తొచ్చారా



### కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**

కేంద్రం నుంచి సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ తీసుకురావాలని భారాస నేత కేటీఆర్ రాసిన లేఖపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. నేతన్నలు ఇన్నాళ్లకు గుర్తొచ్చారా..? పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించింది మీరే కదా? అని ఎద్దేవా చేశారు.సిరిసిల్లకు 15 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు కదా? మీ హయాం నుంచే నేతన్నల ఆకలి చావులు కొనసాగుతున్నాయి. మీరెందుకు వారిని సంక్షోభం నుంచి గట్టెక్కించలేకపోయారు? 'బతుకమ్మ' బకాయిలు కూడా చెల్లించకుండా పవర్ లూమ్ సంస్థలు మూతపడేలా చేసింది మీరు కదా? ప్రధాని తెలంగాణకు మెగా టెక్స్టైల్ పార్కన్ను ప్రకటించినప్పుడు మీకు సిరిసిల్ల గుర్తురాలేదా? సిరిసిల్ల నేతన్నలను సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తా. కరీంనగర్ ఎంపీగా అది నా బాధ్యత" అని బండి సంజయ్ తెలిపారు.

## కాంగ్రెసులోకి మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఆ పార్టీ నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, 8మంది ఎమ్మెల్సీలు హస్తం కండువా కప్పుకున్నారు. కాగా, తాజాగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరేందుకు రెడీ అయ్యారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ రేపు (జూలై 12) కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ లో చేరనున్నారు. ఇప్పటికే ప్రకాశ్ గౌడ్ ఒకసారి సీఎం రేవంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తిరుపతి వెళ్లారు. మధ్యాహ్నం తిరిగి హైదరాబాద్ రానున్నారు. సాయంత్రం 7 గంటలకు ఆయన కాంగ్రెస్ లో చేరనున్నారు.

# టేకుర్తి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా కండెం శ్రీధర్ బాబు.



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఇల్లందకుంట మండల పరిధిలోగల టేకుర్తి ఆదర్శ పాఠశాలకు గత నాలుగు సంవత్సరాలుగా ప్రిన్సిపల్ గా పని చేసిన ఎం సత్యనారాయణ చారి వ్యక్తిగత కారణాలవల్ల ప్రిన్సిపల్ గా బాధ్యతలు నిర్వహించలేనని ఉన్నతాధికారులకు నివేదించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీనియర్ ఉపాధ్యాయులైన శ్రీ కండెం శ్రీధర్ బాబు గారిని ఎఫ్ ఎ సి ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీ కండెం శ్రీధర్ బాబు గురువారం ఉదయం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించారు . అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మమత తో పాటు ఉపాధ్యాయులు ఎం సత్యనారాయణ చారి. తిరుపతిరెడ్డి శంషాద్దీన్. రవి. సంధ్యారాణి. భాగ్యలక్ష్మి. అన్వర్ పాషా సూర్య. తిరుపతి. భవానీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు పడకల గదుల ఇండ్లను లబ్ధిదారులకు సత్వరమే అందించాలికలెక్టర్ కు వినతిపత్రం అందజేత



సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలో కేసారం, కుసుమ వారి గూడెం దగ్గర గత ప్రభుత్వం కట్టిన రెండు పడకల గదుల ఇండ్లను లబ్ధిదారులకు సత్వరమే అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కి పలు డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కట్టించిన రెండు పడకల గదుల ఇండ్లు మూడేళ్లు అవుతున్న ఇంతవరకు లబ్ధిదారులకు అందించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. అక్కడ 350 పైగా రెండు పడకల ఇండ్లు ఉంటే గత ప్రభుత్వం 850 మంది దాకా డ్రాలో ఎంపిక చేసి పట్టాలు అందజేశారు. అక్కడ అన్న ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. కానీ ఇంకా 500 మందికి అక్కడ రెండు పడకల గదులు ఇల్లు లేవు మరి ఆ లబ్ధిదారులకు ఎక్కడ ఇస్తారో తెలియజేయాలని కోరారు. ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకొని 850 మంది లబ్ధిదారులకు త్వరగా రెండు పడకల ఇండ్లను అందజేయాలని ముఖ్యంగా దివ్యాంగులు ఉండటానికి ఇండ్లు లేక కిరాయిలు కట్టలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారికి ముందుగా అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ, నవీన్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ నగర్ లో చెరుకుపల్లి చంద్ర రెడ్డి 33 వ వర్ధంతి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని ధత్తాత్రేయ నగర్ లో బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 33 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో డా. ఎస్ మల్లారెడ్డి, రావుల శేషగిరి,గిరివర్ధన్ రెడ్డి,శేకర్ యాదవ్,సుధా,వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి,సదానందం,చండి శ్రీను ,పి. రఘుపతి,కట్ట కుమార్,సాయినాథ్ నేత, పున్నా రెడ్డి,పరుశ వేణు,సతీష్,దుర్యోధన్ రావు, రాజేశ్వర్ చారీ,పులి బలరాం,ఝాన్సీ,సురేష్ గౌడ్,గరిగే శేఖర్,మహేందర్,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ, సాయిలు, శ్రీను ముదిరాజ్, నందు గౌడ్, శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,కూన మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్,మానస్ గౌడ్,నాగరాజు,మహేష్,శ్రవణ్, వర్మ, వినోద్,రాజ్ కుమార్,ఈశ్వర్,శ్యామ్,శివ, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేంద్ర హోం సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలని జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో అన్నదాన కార్యక్రమం మరియు సత్యసాయి మానసిక వికలాంగుల పాఠశాలలో చిన్నారులకు పళ్ళు పంపిణీ కార్యక్రమం చేపట్టి కేక్ కట్ చేస్తూ, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు లు పాల్గొని మాట్లాడుతూ..సామాన్య కార్యకర్త నుండి కోపరేట్ డైరెక్టర్గా, కరీంనగర్ కార్పొరేటర్ గా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా అట్టడుగు ప్రజానీకానుండి వచ్చిన నాయకుడే మన బండి సంజయ్ అన్నని పేద ప్రజల కష్ట –సుఖాలను తెలుసుకొని సాయం చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి జన్మదిన అనేకం నిర్వహించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జమ్మికుంట మండల అధ్యక్షుడు దొంతరవేణి రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల ఉపాధ్యక్షుడు భీమిరి కిషన్ రావు, లింగమూర్తి, నవీన్ తత్తలు పాల్గొన్నారు.



# కులాంతర వివాహ జంటకు 2.50 లక్షల నగదు ప్రోత్సాహకం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కులాంతర వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న జంటకు కులంతార వివాహ ప్రోత్సాహకం కింద మంజూరైన 2.50 లక్షల రూపాయల చెక్కును గురువారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆ జంటకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ కె.శ్రీకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్.ఎల్.బి నగర్ నూతన కార్యవర్గం...



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద గురువారం 128 – చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులు సమిష్టిగా పనిచేసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, కాలనీ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బస్వరాజ్, సాయి రెడ్డి, పవన్, ఎన్.ఎల్.బి నగర్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు భరత్, మహేష్, కోశాధికారి బాలస్వామి గౌడ్, అనిల్ షిండే, ఉమాశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి, సలహాదారులు సురేష్ గౌడ్, ప్రకాష్, సభ్యులు వాసుదేవ్, బ్రహ్మం, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కి లేఖలు



పెండింగ్ లో ఉన్న 7100 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఏడువేల ఒక వంద కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లేఖలు రాశారు ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ రాక లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రైవేట్ జూనియర్ కాలేజీలు సైతం మూసివేసే పరిస్థితి ఉందని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ఫీజురియంబర్స్మెంట్ పెండింగ్ మొత్తం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ నాయకులు కుక్కముడి రాజేష్ నీరటి గౌతమ్ శివకుమార్ రమేష్ అనిల్ సందీప్ నవీన్ అంజి ప్రశాంత్ వినయ్ రోహిత్ సాయికుమార్ అవినాష్ అజయ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోడు మారలేదని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8214.57 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం వారు మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు మరియు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది స్కాలర్షిప్ కోసం అప్లై చేసుకుంటున్నారని, వీరికి సంవత్సరానికి మూడు వేల కోట్ల అవసరమవుతాయని కానీ 2019 నుండి ఇప్పటివరకు 8214.57 కోట్ల రూపాయలు ఫీజు బకాయిలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యార్థుల ఆందోళన చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదన్నారు ప్రైవేట్ యజమాన్యాలు ఫీజులు రాలేదని పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వటం లేదని ఉన్నత చదువులకు వెళ్లాలని విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికెట్స్ కోసం వడ్డీల అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది అన్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూత వేసే పరిస్థితి ఉందని వాపోతున్నారన్నారు. గత ప్రభుత్వం మాదిరి ఈ ప్రభుత్వం కూడా విద్యార్థి వ్యతిరేక విధానాలను అవ లంబిస్తుందన్నారు. అసెంబ్లీ సమావేశాల నాటికి విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో లక్షలాదిమంది విద్యార్థులతో ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు యాతాకుల ప్రవీణ్ , వినయ్ రవి గోపి మధు అరుణ్ అజయ్,భార్గవి అరుణ స్వప్న గీతిక స్పందన సౌజన్య గౌతమి తదితరులు పాల్గొన్నారు

# యువతకు జాబ్స్ రావొద్దన్నదే కేటీఆర్, హరీశ్ కుట్ర



ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ప్రతి పక్షాల ఉచ్చులో పడొద్దని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిరుద్యోగులకు సూచించారు. యువతకు జాబ్స్ రాకుండా చేయాలని కేటీఆర్, హరీశ్ రావులు కుట్ర చేస్తున్నారని అయన మండిపడ్డారు. విద్యార్థులు చదువుకోవాల్సిన సమయాన్ని వృధా చేసుకోవొద్దని కోరారు. జాబ్ క్యాలెండర్ గురించి మేధావుల అభిప్రాయం తీసుకొని త్వరలో విడుదల చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుంది. కిషన్ రెడ్డి హైదరాబాద్ ఇమేజ్ ని చెడగొట్టాలని చుస్తే ఊరుకోవమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. జీహెచ్ఎంసి ఎన్నికల్లో రాజకీయ ఆటకోసం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హైదరాబాద్ ని మంత్రి కిషన్ రెడ్డి విమర్శిస్తున్నాడని అయన ఆరోపించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఐదు ఏండ్లలో హైదరాబాద్ కు ఏం చేశారో, ఎన్ని నిధులు తెచ్చాడో కిషన్ రెడ్డి చెప్పాలని అయన ప్రశ్నించారు.బీఆర్ఎస్, బీజేపీ లు మిత్ర పక్షంగా ఉండి హైదరాబాద్ ను ఆగం చేసింది వాస్తవం కాదా? అని అన్నారు. అభివృద్ధిపై మా మంత్రి వర్గంతో చర్చకు పిలిస్తే దానికి రాలేదని తెలిపారు. హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వివరించారు.

# ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూలై11/24

రంగారెడ్డిజిల్లా మహేశ్వరంమండలం తుమ్మలూరు ఫారెస్ట్ లో వనమహోత్సవం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం లో మనం ఏ విదంగా మొక్కలు నాటాలి, తీసుకోవలసిన జాగ్రత్తలు పైన శిక్షణా కార్యక్రమం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆద్వర్యం లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో నర్సరీలలో మొక్కలు పెంపకం , తీసుకోవలసిన జాగ్రత్తలు పైన అవగాహన, మరియు మొక్కలు ఏ విధంగా నాటాలి, గుంత తీయడం, మొక్క పెట్టడం, కర్ర పెట్టడం తాడు ఎలా కట్టాలి, పాదు తీయడం , మరియు క్రిమి సంహారక మందులు ఏమి వెయ్యాలి ఎలా వెయ్యాలి అనే అంశంలపై ప్రత్యక్షం గా చూపించడం జరిగింది. అలాగే జీవామృతం ఎలా తయారు చేయాలి, దాన్ని ఎలా వాడాలి , దానివల్ల ఉపయోగాల గురించి వివరించారు. ఇందులో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రభాకర్ సెక్షన్ ఆఫీసర్ సరిత , బీట్ ఆఫీసర్ చారి, మండల అభివృద్ధి అధికారి శైలజ , మండల పంచాయతి అధికారి రవింధర్ రెడ్డి, ఏజిఎస్ ఏపీవో పరిమళ, ఈసీ, ఏటిఎస్ పంచాయతీ సెక్రెటరీస్ , ఏపీఎస్ పాల్గొన్నారు.



# బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్

ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి

ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాస పత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నూతి శ్రీకాంత్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీలను ఆదుకోవాలని ప్రభుత్వ పథకాలల్లో బీసీలకు పెద్ద పీట వేయాలని కోరారు . బీసీలకు అండగా ఉండాలని అన్నారు .



# స్వర్గీయ చెరుకుపల్లి చంద్రా రెడ్డి 33వ వర్ధంతి సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం హార్జన బస్తి లో బాబు జగ్జివన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి వర్ధంతి సందర్బంగా హార్జన బస్తీ వాసులకు హార్జన స్మశాన వాటికలో బెంచీలకు కావలసిన చెక్కును సీసీఆర్ ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా బస్తీ వాసులకు డొనేట్ చేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.గత కొన్ని రోజుల క్రితం అయోధ్య నగర్ బీజేపీ నాయకురాలు లక్ష్మి భర్త అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తార చంద్రారెడ్డి,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో డా.ఎస్ మల్లారెడ్డి, రావుల శేషగిరి,గిరివర్ధన్ రెడ్డి,శేకర్ యాదవ్,సుధా,వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి,ఎమ్మీడబ్ల్యూఏ ప్రెసిడెంట్ గుడ్డి బలరాం,ట్రెసరర్ ఏ. శ్రీనివాస్,అడ్వయిసర్ ఈ.కృష్ణ,పి.సాయిలు. జి మల్లేష్, జి.సత్యనారాయణ, ఏ.చిత్తారీ.జి. రాకేష్,మధు,జి.యాదయ్య,జి. రామూర్తి, మోహన్,బాలమణి, సుశీల, భాగ్యమ్మ, లక్ష్మి,దారం సాయి,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ, సాయిలు, శ్రీను ముదిరాజ్, నందు గౌడ్, శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,కూన మహేష్ గౌడ్, నాగదీప్ గౌడ్,మానస్ గౌడ్,నాగరాజు,మహేష్,శ్రవణ్, వర్మ, వినోద్,రాజ్ కుమార్,ఈశ్వర్,శ్యామ్,శివ, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# వాడ బలిజ సేవా సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులుగా బొల్లె సునీల్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//వెంకటాపురం

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకి వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అధికారికంగా మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అనంతరం వెంకటాపురం మండలం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వాడ బలిజ కులస్తులు ఈ ప్రాంతంలో ఎదుర్కొన్నటువంటి సమస్యలు మరియు హక్కులపై మెమోరాండం సంబంధిత తాసిల్దార్ గారికి అందజేశారు మరియు వెంకటాపురం మండలం %జ×% బండారి కుమార్ సార్ ని కలిసి రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో సాల్వతో సత్కరించి సన్మానించారుఈ ప్రాంతంలో వాడ బలిజ కులస్తుల స్థితిగతులపై వివరించారు ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవ సంఘం అధ్యక్షులు దర్ర దామోదర్, రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గురి రమేష్ , వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, కార్యదర్శి బోగట విజయ్ కుమార్, జిల్లా నాయకులు ఉప సర్పంచ్ బొల్లె మల్లికార్జున్, దేక్క శేఖర్, ఉపాధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు , బొల్లె సంటి , గార ఆదినారాయణ, దర్ర రవి, టౌన్ ప్రెసిడెంట్ శేషాద్రి, యూత్ ప్రెసిడెంట్ బొల్లె ముత్యాలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వాదం సుధాకర్ , కోశాధికారి బొల్లె సారయ్య,అధికార ప్రతినిధి బాణారి సమ్మయ్య, ముఖ్య సలహాదారు ఎక్కబోయిన సీతయ్య గారు, జిల్లా కమిటీ సభ్యులు బద్ది ఆదినారాయణ, ఎరాల శ్రీరాములు, ఎర్రాల కన్నయ్య, రమేష్ సాంబశివరావు, పోతురాజు, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు





# హైదరాబాద్ టీ స్టాల్ ప్రారంభించిన శ్రీరాములు





ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 11/24 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం లోని మహేశ్వరం మండల హెడ్ క్వార్టర్స్ లో విప్రో కంపెనీ వద్ద ఈ రోజు నూతనంగా నిర్మించిన సమృద్ధి అమూర్తుల్య హైదరాబాద్ చాయ్ టీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ రిబ్బన్ కట్ చేసి టీ స్టాల్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు యాజమాన్యానికి, ఇస్లావత్ రాజేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈకార్యక్రమంలో మహేశ్వరం మండలం మాజీ ఎంపీపీ కుందే వెంకటేష్ ,సిరిగిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల సురేష్, మండలం బీజేవైఎం ప్రెసిడెంట్ శ్రవణ్, బస్వ రఘు గౌడ్, మెగావత్ రవి నాయక్, శివ ప్రకాష్ రెడ్డి ,రఘు గౌడ్,ఒగ్గు శ్రీశైలం, చింటూ పోతురాజు,సభావాత్ రవి నాయక్, యూత్ అధ్యక్షుడు జాటావత్ శంకర్ నాయక్, ఇస్లావత్ భాస్కర్ నాయక్, ఇస్లావత్ నరేందర్ నాయక్, శీను నాయక్, ఇస్లావత్ శ్రీకాంత్ నాయక్, విజయ్ పవర్ బిలియన్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ వినోద్ నాయక్ కుమార్, మహేష్ నాయక్, మోతే యాదయ్య ,దూసకంటి సాయినాథ్, వేదాంత, గణేష్, చింటూ, నవీన్, తదితరులు పాల్గొన్నారు..!

# భవిష్యత్తు భారతీయ జనతా పార్టీదే



కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన పోరాడుతాం మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: భవిష్యత్తు అంతా భారతీయ జనతా పార్టీ దేనని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే ప్రజల పక్షాన పోరాడుతామని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ సమీక్ష సమావేశం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో గురువారం జరిగింది.ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూఈ పార్లమెంటు ఎన్నికలతో తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయింది. బిజెపిని రెండో స్థానంలోకి తెచ్చిన నల్లగొండ పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇదే ఉత్సాహం తో ప్రజల పక్షాన పోరాడి వచ్చే ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుంది. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారు. బిఆర్ఎస్ ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా కాంగ్రెస్ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాటం చేస్తాం.అవినీతి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఖాతా తెరవలేదు.బిఆర్ఎస్ పార్టీ నుండి గ్రామ, మండల స్థాయి నాయకులందరూ బిజెపిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని తెలిపారు. గతంలో కంటే నేడు సంస్థాగతంగా పార్టీ చాలా బలోపేతం అయ్యింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ తహసిల్దార్ కు వినతి పత్రం.



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 629లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని వెంటనే అధికారులు స్వాధీనం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వ భూములను కాపాడాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు రేణికుంట్ల సాగర్ డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా వివిధ దినపత్రికల్లో వస్తున్న భూ కబ్జాపై స్పందించిన సాగర్ గురువారం జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిలువ నీడలేని పేద ప్రజలు ఎంతోమంది ఉన్నారని 60 గజాల స్థలం కావాలని అధికారుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తు పెట్టుకున్న వారిని కనీసం కనికరించకుండా ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే సహించేది లేదని దీనిపై రెండు రోజుల్లో కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సైతం కలిసి ఎమ్మార్పీఎస్ పక్షాన ఫిర్యాదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ అక్రమ భూకబ్జాపై వెంటనే స్థానిక ఎమ్మెల్యే జిల్లా మంత్రి స్పందించాలని ఇందులో ఎవరి పాత్ర ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడే వరకు మా ఉద్యోగం కొనసాగుతుందని సాగర్ అన్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని అంతా నాదే అంటున్న పట్టించుకోని స్థానిక నేతలు అధికారులను చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. రెండు రోజుల్లో అధికారులు భూమిని స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సాగర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో

ఎం ఆర్ పి ఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు రేణికుంట్ల సాగర్, నాయకులు వాసాల మల్లేష్ పర్లపల్లి తిరుపతి కందెం మహేందర్ తదితరులు ఉన్నారు.

# నిరసన తెలిపిన న్యాయవాదులు

యాదాద్రి భువనగిరి జూలై 11 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా లోని రామన్నపేట మండల కేంద్రంలోరాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ రామన్నపేటలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు రవికుమార్ అనే న్యాయవాదిపై దాడి చేసిన ఏఎస్ఐ పై వెంటనే చర్య తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ కార్యదర్శి కెమ. రామదాస్ ఉయ్యాల హనుమంతు లింగయ్య సత్తయ్య శ్రావణ్ కుమార్ మామిడి వెంకట్ రెడ్డి పాల్వంచ జగ్గయ్య బర్ల డేవిడ్ నకరికంటి మొగులయ్య యాదవ్ బాలరాజు దినేష్ స్వామి రమేష్ రోసి అజిత్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీ విశ్వనాథ స్వామి ఆలయం భూముల కౌలు వేలం వాయిదా



జూలై నెల 18 వ తేదికి వాయిదా వేసిన ఆలయ ఇవో లక్ష్మణరావు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీవిశ్వనాథ స్వామి ఆలయానికి స్థానిక సీతారామ పురంలో వున్న రెండెకరాల 37 గుంటల భూమి కౌలుకు గురువారం ఉదయం 10.30 కు వేలం పాట నిర్వహించగా రైతులెవ్వరూ హాజరు కాలేదు. వేలంపాట కోసం 10,000/- డిపాజిట్ చెల్లించవలసి వుండగా ఎవ్వరూ ముందుకు రాలేదు. ఈ సందర్భంగా వేలంపాటను జూలై నెల 18 వ తేదికి వాయిదా వేస్తున్నట్లు నల్గొండ డివిజన్ దేవాలయాల ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఆలయ ఇవో లక్ష్మణరావు తెలిపారు. స్థానికంగా వున్న దేవాలయాలకు ఆలయ కమిటీ లు లేవని పలువురు భక్తులు తెలిపారు. ఇవొలకు పనిభారం పెరిగింది. తాను ఒక్కడే 18 ఆలయాల నిర్వహణ భాధ్యతలను చూడవలసి వస్తుందని, అందుకే ఆలయానికి సంబంధించిన సమాచారం అందించలేక పోతున్నట్లు ఇవో లక్ష్మణరావు ఈ సందర్భంగా తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ వేసి భూమి కౌలుకు రైతులను ఒప్పించాలని భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్రశర్మ పాల్గొన్నారు

# పోలీస్ కళాబృందం మూఢనమ్మకాల పై అవగాహన కల్పించారు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి








వరంగల్ జిల్లా నెక్కొండ మండలం , వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కలబృందం ఆధ్వర్యంలో రాత్రి 9.30 గంటల వరకు నెక్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిరెడ్డిపల్లి గ్రామంలో విద్య, రోడ్డు ప్రమాదాలు, 100 డయల్ , సీసీటీవీ కెమెరాలు, షిటీమ్స్, మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో, గుట్కా, గంజాయి డ్రగ్స్ వల్ల యువకుల జీవితాలను నాశనం చేసుకోవద్దని తదితర సామాజిక అంశాలపై , సైబర్ క్రైమ్స్ ప్రదర్శన చేస్తు 1930 సైబర్ టోల్ నంబర్ గురించి పాటలు మిమిక్రీ నాటికల ద్వారా అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమానికి నెక్కొండ ఎస్సై మహేందర్ , హెడ్ కానిస్టేబుల్ ,కానిస్టేబుల్, ఆఫీసర్స్ మరియు కళాబృందం ఇంచార్జి ఏ ఎస్సై శ్రీమతి నాగమణి , సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, పిసి రత్నయ్య హెచ్ జి ఎస్ , శ్రీనివాస్, విక్రమ్రాజ్, నారయణ, చిరంజీవికి, ఈ ప్రోగ్రాంకు 300 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు,




# పెద్దపల్లి డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ కె వి ఎస్ రామ్మోహన్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి జిల్లా

పెద్దపల్లి డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ కె వి ఎస్ రామ్మోహన్ జన్మదిన వేడుకలు స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో డిస్టిక్ లేబర్ ఆఫీసర్ కెవిఎస్ రామ్మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనసారా కోరుకుంటూ ఆశ్రమ నిర్వహకులు అభినందించారు... ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాము , కొత్తపెల్లి మాజీ సర్పంచ్ శిలారపు సత్యం గారు, అడ్వకేట్ రమేష్, ట్రేడ్ యూనియన్ నాయకులు సత్యం, మురళి,కుమార్ ,సతీష్ రాజేష్, వెంకటేష్ అజయ్ పాల్గొన్నారు

# ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం

టీయుడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందునాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఉస్మానియా యూనివర్శిటీలో నిరుద్యోగుల ఆందోళన కార్యక్రమాన్ని కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ ప్రతినిధిపై భౌతిక దాడికి దిగిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు నాయక్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో విధి నిర్వహణలో భాగంగా కవరేజ్ చేస్తున్న జీ తెలుగు న్యూస్ ఛానల్ ప్రతినిధి పై అకారణంగా, అమానుశంగా భౌతిక దాడులకు పాల్పడుతూ చొక్కా గల్లా పట్టుకొని లాక్కెళ్లడం అప్రజాస్వామికమని వ్యాఖ్యానించారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ అంటూనే ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు, పాలకులకు వారధిగా నిలిచే జర్నలస్టులపై పోలిసులు అకారణంగా దాడి చేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవర్ చేసేం దుకు వెళ్లిన జీటీవీ ప్రతినిధి శ్రీచరణ్ పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. చొక్కా పట్టుకుని లాక్కెళ్లడమే కాకుండా, కెమెరాలను తీయొద్దంటూ బెదిరించడం దారుణ మన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ జర్నలిస్టుల పట్ల దాడులకు పాల్పడడం రాష్ట్రంలో ఎక్కడో అక్కడ అడపాదడపా జరుగుతూనే ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన పోలీసుల పట్ల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హీరో సుమన్ చేత ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్న కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ జూల శ్రీనివాస్ కి హైదరాబాదులో సుమన్ చేతుల మీదిగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ అందుకున్నారు ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే నేర్చుకోవడం ప్రాముఖ్యమని . హైదరాబాద్ తెలంగాణ సరస్వత పరిషత్ హాల్లో కీర్తి అకాడమీ వారు నిర్వహించిన అటెండ్ టు ఇండియన్ బుక్ ఆఫ్ రీకార్డ్ కార్యక్రమంలో కళా కీర్తి శిఖర అవార్డును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హాల్లో ఇండియన్ బుక్ ఆఫ రికార్డు సర్టిఫికెట్లను కైవాసం చేస్తున్న కరాటే మాస్టర్ లని సుమన్ అభినందించినారు ప్రస్థుత సమాజంలో చిన్న చిన్న ఆడపిల్లలపైన జరుగుతున్న అలైంగిక క్రియలను ఖండిస్తూ ప్రతి ఒకరు తగు జాగ్రత్తలతో ఉండాలని ముఖ్యంగా చిన్నపెద్ద అనే వయసు తేడా లేకుండా కరాటే అనే ఆత్మ రక్షణ ఆయుధం ప్రతి ఒక్కరి దగ్గర ఉండాలని, తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదువుతో పాటు సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించాలని చెప్పారు., ఇట్టి కార్యక్రమం లో గ్రాండ్ మాస్టర్స్ సీనియర్ మాస్టర్స్ తల్లితండ్రులు పాల్గొన్నారు,



# విద్యతోనే సమాన అవకాశాలు లభిస్తాయి



విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి ప్రతి ఒక్కరు సహకరించాలి

స్ప్రెడ్ ఇండియా, సెన్ ఫ్లెక్స్ సెంచరీ మ్యాట్రెస్ సహకారంతో పరుపుల పంపిణీ

తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట, విద్యార్థులు చదువుతూనే గౌరవం లభిస్తుందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ ఇమాంపేట బాలికల వసతి గృహానికి విద్యార్థులకు పరుపులు, బెడ్ షీట్లలను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు సంపూర్ణ విద్య ద్వారానే దేశంలోని అత్యున్నత పదవులకు అవకాశాలు లభిస్తాయని,ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.ఈ విద్యాలాయానికి సంబంధించి ఎటువంటి సమస్య ఉన్న తీర్చడానికి నేను సిద్ధంగా ఉన్నానని అందుకు తన సహకారం తీసుకోవాలని సూచించారు. 70 లక్షల రూపాయలతో గదుల నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు, నీటీ ట్యాంకర్లను, కుళాయిలను ఏర్పాటు చేయించారు. దాతలు పాఠశాలకు ఏమైనా బహుమానం చేయాలంటే ఫ్యాన్లు,ట్యూబ్ లైట్లు, ఫర్నిచర్ సహాయం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కాసరాబాద అపూర్వ బదిరుల పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి పాఠశాల స్థితిగతులను చూసి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, ఎడ్ల గంగా భవానీ వీరమల్లు, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ గట్టు శ్రీను, పిల్లల రమేష్ నాయుడు,ఫారుక్,ధర్మా, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసి గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే రద్దు చేయాలి



బొజ్జ చిన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం//

యం ఆర్ పి యస్ ఆధ్వర్యంలో నిడమనూరు మండల విద్యాధికారి యం ఈ ఓ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం యం ఆర్ పి యస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ప్రైవేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పేద విద్యార్థిని విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లను అమలు చేయాలని అదేవిధంగా గుర్తింపు లేని ప్రతి ప్రైవేటు పాఠశాలను మరియు అర్హతలేని ఉపాధ్యాయుల చే విద్యా బోధన చేస్తున్నటువంటి పాఠశాలలను అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నటువంటి పాఠశాలలను మరియు కనీస మౌలిక వసతులు లేని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని అలాగే అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రతి పాఠశాలపై చర్య తీసుకుని వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో చిత్రం భిక్షం బొజ్జ శేఖర్ దర్శనం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మా నీళ్లు మాకే కావాలి:సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర మొదలైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏ ఒక్క మండలానికి ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల పనితీరని అర్థమవుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ నాయకురాలు బొర్ర సమ్మక్క, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీలు ఇచ్చిన పిలుపులో చర్ల కలివేరు గ్రామంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల మొత్తం గోదావరి నీళ్లు తరలిస్తుంటే నీళ్లు నిధులు నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమం తో సాధించుకున్న ఈ తెలంగాణ ప్రభుత్వం కూడా సీతారామ ప్రాజెక్టులో అన్యాయం చేస్తే కొట్లాడి సాధించుకున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఈరోజు ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఒక్క ఎకరాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో అంతర్యమేమిటో చెప్పాలని వారు అన్నారు.ఈ జిల్లాలో జిల్లాలో పాత డిజైన్లు మార్చి కొత్త డిజైన్ తీసుకువచ్చి భద్రాద్రి కొత్తగూడెంకి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారన్నారు.సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల హక్కుని సామాజిక సూత్రాలను కూడా మరిచిపోయి చట్టబద్ధత హక్కులను కూడా మరిచిపోయి ఈ ముగ్గురు మంత్రులు నీళ్లను పక్క జిల్లాల తరలించడం అంటే ఇక్కడ ఏజెన్సీ ప్రజలపై వీళ్ళకి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారు అన్నారు.

# 'మిస్టర్ కేటీఆర్.. ఆ విషయం మర్చిపోయావా?'..



కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఎంతో మంది నిరుద్యోగులు తమ తల్లుల పుస్తెల తాళ్లను తాకట్టు పెట్టి మరీ, ఏళ్ల తరబడి నుంచి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యారని, ఇప్పుడు నోటిఫికేషన్లు వాయిదా వేయాలంటే ఎంత వరకు కరెక్ట్..? అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దుర్మార్గమైన డిమాండ్ ముందుకు తెచ్చి నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నోటిఫికేషన్లు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగ కల్పన కోసం కృషి చేస్తున్నామన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షల షెడ్యూలు విడుదల చేశామన్నారు. నిరుద్యోగులు స్వేచ్ఛగా పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, కావాలనే కుట్ర చేసి పరీక్షలను ఆపేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు అనుమానం ఉన్నదన్నారు. ప్రధానంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ట్రైనింగ్ సెంటర్ల స్వార్థం ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. శిక్షణ పేరుతో కోట్లాది రూపాయల మాఫియా నడుస్తుందన్నారు. పరీక్షలు వాయిదాలు వేస్తే, ఫీజుల పేరుతో నిరుద్యోగుల రక్తం తాగుదామని చూస్తున్నారన్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారులు నియమించి కుట్ర కోణాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. ఇక "మిస్టర్.. అమెరికా వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్లు కొనేందుకు కూడా డబ్బులు లేని రోజులను మర్చిపోయావా?, తెలంగాణ రాక ముందు మీ అయ్యా కొడుకులు, రబ్బరు చెప్పుల మీ బావ ఆస్తులు ఎన్ని..? ఇప్పుడు మీ ఆస్తులు ఎంతో లెక్క చెప్తావా..? " అని మాజీ మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించారు. దుబాయిలో ఆస్తులు ఎట్లా కూడబెట్టారో తెలియదనుకున్నారా..? అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణలో దోచుకున్నది చాలక సిగ్గు లేకుండా, ఢిల్లీకి పోయి లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కున్నదని విమర్శించారు.మరోవైపు కాంగ్రెస్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికపై కార్యకర్తల్లో కొంత ఆందోళన ఉన్నమాట వాస్తవమే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు చెమటోడ్చి తమ రక్తాన్ని ధారపోశారని అనేక కేసులు ఎదుర్కొని నిలబడ్డారని గుర్తు చేశారు. వారందర్నీ కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొత్త వారి చేరికతో నిజమైన కార్యకర్తల్లో ఆందోళన ఉన్నప్పటికీ.. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో తప్పడం లేదని క్లారిటీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి విజయవంతంగా మూడేళ్లు పూర్తి చేశారని, సీఎంగా బాధ్యతల కారణంగా.. పీసీసీ ఇతరులకు ఇవ్వాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే వారికి పీసీసీగా అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

# పోలీస్ శాఖ నార్కోటిక్ బ్యూరో

## డ్రగ్ అడిక్షన్ పై అవగాహన సదస్సు

ప్రజాగొంతుక న్యూస్ //భీమాదేవరపల్లి






హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ నందు ముల్కనూర్ పోలీస్ శాఖ,నార్కోటిక్ బ్యూరో వరంగల్ సంయుక్తంగా"డ్రగ్ అడిక్షన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆచార్య రవి కుమార్,%ణతీ% ప్రహసీత్ ఏసీపీ తిరుమల్ మరియు యాంటి యాంటీ నార్కోటిక్ డ్రగ్ %ఋూ% సైదులు గార్లు మాట్లాడినారు. అందులో భాగంగా 1(డ్రగ్స్ రకాలు? అవి ఏ ఏ రూపాలలో ఉంటాయి ? వాటికి యువత ఎలా అడిక్ట్ అవుతున్నారు ? అనే విషయాలను వివరించరు అదే విధంగా అట్టి డ్రగ్స్ వాడడం వల్ల కలిగే మానసిక మరియు శారీరకంగా కలిగే నష్టాలు, సమాజానికి కలిగే నష్టాలు, పిల్లలందరికీ వివరించరు అట్టి డ్రగ్స్ అలవాటు చేసుకొని జీవితాలు పాడు చేసుకున్న కొంత మంది వ్యక్తుల గురించి వివరించి అట్టి అలవాట్లు చేసుకోకూదని సూచించడం జరిగింది.అలాగే అట్టి డ్రగ్స్ అడిక్షన్ కి సంబంధించిన %ు+ూచీదీ% తయారు చేసిన కొన్ని వీడియోలు, డ్రగ్స్ నిర్మూలనకు %ు+చీూదీ% సృష్టించిన ఫోటో లు చూపించి అవగాహన కల్పించడం జరిగింది.అలాగే చుట్టు ప్రక్కల గ్రామాలలో ఎవరైనా గంజాయి త్రాగే వారు కనిపించిన, సమాచారం తెలిసిన వెంటనే 100 నెంబర్ లేదా నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 8712671111 కి కాల్ చేయవలసిందిగా కోరరు ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు చేసే కార్యక్రమాలు విద్యార్థులకు తెలియజేయజేశారు యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులతో ప్రతిజ్ఞా చేయించినారు.అలాగే ఇట్టి కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ కుమార్ , అధ్యాపక బృందం మరియు యాంటీ నార్కోటిక్ బృందం సభ్యులు ముల్కనూర్ %ూ×% మరియు పోలీస్ సిబ్బంది.సుమారు 300 మంది స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి.





పెండింగ్ లో ఉన్న 8214.57 స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలి-

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల కలెక్టరేట్ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించినారు పెండింగులో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినారు ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేసినారు అందజేసినారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు వీరికి సంవత్సరానికి 3,000 కోట్ల అవసరం అవుతాయి. కానీ 2019 నుండి ఇప్పటివరకు బగాయిలు పేర్కొని ఉన్నాయి. 2019-2020(800 కోట్లు), 2020-2021(2356 కోట్లు), 2021-22(2100.43 కోట్లు), 2022-23(2958.14 కోట్లు), మొత్తం 8214.57 కోట్లు రూపాయల ఫీజులు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్రంలో కళాశాల మూసివేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు ఏర్పాటు చేయని ప్రాంతాలలో ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలు స్కాలర్షిప్ మరియు ఫీజు నెంబర్స్ పై ఆధారపడి విద్యాసంస్థలు నడిపిస్తున్నారు.ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని నిరుద్యోగులు కూడా విద్యాసంస్థలు నడిపిస్తున్నా దగ్గర ఫీజులు విడుదల కాకపోవడంతో కళాశాలను మూతవేస్తున్నారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 166ఇంటర్, 72డిగ్రీ, 29ఇంజనీరింగ్,47 పారామెడికల్ కళాశాలలో మూతపడ్డాయి. స్థానిక మంచిర్యాల జిల్లాలో కూడా వివేకానంద పాలిటెక్నిక్ కళాశాల , విషన్ జూనియర్ కళాశాల యాజమాన్యలు స్కాలర్షిప్స్ రాని కారణంగా కళాశాల మూత వేయడం జరిగింది. గతంలో ప్రైవేట్ యాజమాన్యాలు కూడా ఫీజులు విడుదల చేయాలని స్వయంగా పోరుబాట పట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో స్కాలర్షిప్ విడుదల చేయకుండా విద్యార్థులను దగ చేసింది.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా ఉంటామని పేదలకు ఫీజులు సకాలంలో చెల్లిస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)మంచిర్యాల జిల్లా కమిటీగా డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దాగం శ్రీకాంత్,జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్, సహాయకార్యదర్శి తిరుపతి, నాయకులు అరవింద్ రెడ్డి, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు "డ్రోన్" సేవలు అందిస్తున్న ముల్కనూర్ సహకార బ్యాంక్

## ముత్తారంలో వరి పంటకు పిచికారి

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి





దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ కో-ఆపరేటివ్ సొసైటీ రైతులకు అందుబాటులో ఇఫ్కో కిసాన్ "డ్రోన్" సేవలను అందిస్తున్నది. వ్యవసాయములో కూలీల కొరత అధికంగా ఉండడం, సాంప్రదాయ పద్ధతులలో వ్యవసాయం చేయడం వల్ల తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. వ్యవసాయంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం సహాయంతో పంట ఉత్పత్తిని పెంచేందుకు కిసాన్ డ్రోన్ ప్రయోజనాలను సాధారణ చార్జీలతో రైతులకు ముల్కనూర్ సొసైటీ కల్పిస్తున్నది. ఇందులో భాగంగా మొదటిసారిగా ముత్తారంలో కాశిరెడ్డి ఆదిరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వరి పొలంలో ద్రవ వ్యవసాయ రసాయనాలను పిచికారి చేశారు. స్ప్రేయర్ తో పోలిస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు స్వల్ప వ్యవధిలో పిచికారి చేయవచ్చు. డ్రోన్ సహాయంతో చాలా నీటి ఆదా అవుతుంది. ఈ సందర్భంగా రైతు కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, కేవలం 15-20 ని.లలో రెండు ఎకరాలకు పిచికారి చేసినట్లు తెలిపారు. రైతులకు "డ్రోన్" సేవలను అందుబాటులో తీసుకొచ్చిన ములకనూరు సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్ ఆపరేటర్ శశి, మాదుగుల బాబు మాట్లాడుతూ, ఇది రైతులకు చక్కటి అవకాశం అని, రైతులకు ఆర్థిక చేయూత కల్పిస్తుందన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం:

కల్వకుర్తి నియోజకవర్గం (ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు)



హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స పొందుతున్న తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన బండగల్ల రవి %ం/శీ% పాపయ్య గారికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ అన్న గారి సహకారంతో తక్షణ సహాయం కింద 5000/- రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో పడకల్ గ్రామ నాయకులు చెవిటి విజయ్ కుమార్,చెవిటి శ్రీశైలం,సిల్వర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల మండల పోలీసుల ఆధ్వర్యంలో మావోయిస్టు ప్రభావిత గ్రామంలో మెగా వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పోలీసులు లా అండ్ ఆర్డర్ తో పాటు ప్రజా సేవ చేయడంలో ఉత్సాహం కనబరుస్తున్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలను, గిరిజనులను ఆకట్టుకుంటున్నారు. చర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయిన చెన్నాపురం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంనకు పెద్ద ఎత్తున బత్తిని పెళ్లి. చెన్నాపురం తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు తరలి వచ్చారు. అందరికి వైద్య సహాయంతో పాటు మందులను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, ఏఎస్పీ అంకిత్ కుమార్,సీఐ రాజు వర్మ, ఎస్ఐ నర్సి రెడ్డి,వైద్యులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ప్రీ స్కూల్ ట్రైనింగ్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్




వైరా మండలం రెబ్బవరం హై స్కూల్ నందు అంగన్వాడి టీచర్లకు గత నెల 27వ తేదీ నుండి ప్రీస్కూల్ ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఒక్కొక్క బ్యాచికి 35 మంది చొప్పున మూడు రోజులు ఒక్కొక్క బ్యాచి జరుగుతుంది అలానే 27 28 29 తారీకులలోమొదటి బ్యాచ్ జరిగింది నాలుగు ఐదు ఆరు తారీకు లో రెండో బ్యాచ్ జరిగింది మూడో మ్యాచ్ 9 10 11 చివరి బ్యాచ్ ట్రైనింగ్ ముగుస్తుంది ఈ ఒక్కొక్క బ్యాచ్ కి 36మంది చొప్పున ఈ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశం మారిన ప్రీస్కూల్ సిలబస్ కు అనుగుణంగా ఈ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ కు మాస్టర్ ట్రైనర్ అయినా ఏ సిడిపిఓ వీరభద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ట్రైనింగ్ కు బోనకల్ మండలం వైరా మండల్ మరియు మదిర మండలం నుంచి కొంతమంది టీచర్లు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా సూపర్వైజర్ బోనకల్ సూపర్వైజర్ మధిర సూపర్వైజర్ మధిర సి డి పి ఓ శారదా శాంతి సూపర్వైజర్ మాలతి రమ సుజాత సత్యవతి తదితరులు హాజరైనారు.

# బిఆర్ఎస్ నేత మృతి. సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే.




ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్పార్టీ 32వ వార్డు అధ్యక్షులు, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ అనారోగ్య కారణాల వలన మృతిచెందాగా, వారి పార్థివ దేహానికి పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్లు పస్తం హనుమంతు, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేష్, పూదరి చంద్రశేఖర్, నాంసాని సరేష్ బాబు, 33 వార్డు అధ్యక్షులు చొప్పరి అన్వేష్ , నాయకులు కాశిపాక వాసు, బొడ్డుపల్లి రమేష్ పల్లె మధు, కమటం శ్రీధర్, గొట్టే ముక్కుల శ్రీనివాస్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీటివల్ల....విష జ్వరాలు



దీనిపై చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కీ విజ్ఞప్తి
ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై11 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్లో రోడ్లు గుంతలమైమై ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని గతంలో మంజూరైన భగత్ సింగ్నగర్ శంకర్ నగర్ హుడాకాలనీ లలో కమ్యూనిటీ హాల్,.. మహిళా భవన్ లకు గతంలోనే నిధులు మంజూరు అయినాయని వెంటనే పనులు ప్రారంభించాలని... సరూర్నగర్ డివిజన్ ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతంగా ఉంటుందని పక్కనే ఉన్న సరూర్నగర్ చెరువు మురికి నీటి వల్ల విపరీతమైన దోమలు సరూర్నగర్ లో వస్తున్నాయని ముఖ్యంగా బాపునగర్ ఓల్డ్ సరూర్నగర్.. శివాలయ పరిసర ప్రాంతాలు రామాలయం పరిసర ప్రాంతాలు పోచమ్మ బస్తీ కుమ్మరిబస్తి.. చెరుకు తోట కాలనీ అంబేద్కర్ నగర్ భగత్ సింగ్ నగర్ శంకర్ నగర్ ఇంద్ర హిల్స్ లో ప్రజలు దోమల వల్ల అధిక ఇబ్బందులు పాలవుతున్నారని డెంగ్యూ లాంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని జిహెచ్ఎంసి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి అధికారులు దోమల నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ( ఏఎస్ఐ )కి అందజేశారు ఈ సందర్భంగా సరూర్నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జోనల్ కమిషనర్ తో మాట్లాడుతూ సర్వ డివిజన్లో రోడ్లు పారిశుద్ధ కార్యక్రమాలతో పాటు ప్రధానంగా భగత్ సింగ్ కు అనుకొని వాసవి ప్రాజెక్టు వారు నిర్మిస్తున్న 30 ఆ%శీ%తస్తులు 4%వా% అంతస్తులు అపార్ట్మెంట్ల నిర్మాణం వల్ల వచ్చే మురికి నీరు వర్షపు నీరు మొత్తం భగత్ సింగ్ నగర్ లో వదిలిపెడుతున్నారని.. ఈ మురికి నీటి వల్ల భగత్ సింగ్ నగర్ మొత్తం మునిగిపోయే ప్రమాదం ఉందని దీనివల్ల వేలాది మంది ప్రజలు నిరాశ్రయులవుతారని జోనల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ తప్పకుండా భగత్ సింగ్ నగర్ వాసులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు



# గ్యాస్ పేలి గాయపడ్డ కుటుంబానికి "పరామర్శ"



ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చిన మాజీ జెడ్పిటిసి తూర్పుటి సారయ్య
నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్
వరంగల్, జూలై 11 (ప్రజా గొంతుక):

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని కారల్ మర్క్స్ నగర్ లో బుధవారం గ్యాస్ పేరడంతో తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య, నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సారయ్య, మహేష్ లు మాట్లాడుతూ.. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ రెడ్డి పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల రెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం జరిగిన గ్యాస్ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. ఇట్టి విషయాన్ని వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారన్నారు. ఇట్టి సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్, సౌరం చిన్నయ్య, పల్లకొండ చందు, సౌరం టోనీ, ప్రకాశం, అభిషేకం, లింగస్వామి, యూత్ నాయకులు కసజ్వాల వినయ్, గాదె అఖిల్, తాళ్ల పెల్లి రాకేష్, నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచజనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్




ప్రపంచజనాభా దినోత్సవం సందర్భంగా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి పిహెచ్ సి వైద్య అధికారి అనుదీప్ ఆధ్వర్యంలో పీహెచ్సీ వైద్య సిబ్బంది తోగ్రామం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ,అమ్మాయి వయసు 21 సంవత్సరాలు, అబ్బాయి వయసు 25 సంవత్సరాలు ఉండాలని,లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, కుటుంబ నియంత్రణ అధిక జనాభా నియంత్రణ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ, స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. అనుదీప్, పి హెచ్ ఎన్, సూపర్ వైజర్, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండల కేంద్రంలో పరిగి ఎమ్మెల్యే పర్యటన

మండల కేంద్రంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్



ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ గురువారం రోజున ఓ ప్రకటనలో మాట్లాడుతూ శుక్రవారం రోజున చౌడపూర్ మండల కేంద్రంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాలల్లో పాల్గొననున్న పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం రోజున చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించే వన మహోత్సవం మరియు కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ మరియు మల్లికార్జున మీసేవ కేంద్రము ప్రారంభోత్సవం మరియు కొత్తపల్లి తండా లో నూతన గ్రామ పంచాయితీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి విచ్చేయుచున్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయగలరని అని మాట్లాడం జరిగింది.

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న ఎస్ఐ.మధు ప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




విపత్కర పరిస్థితుల్లో ఆదుకున్న పోలీస్భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం అశోక్ నగర్ కాలనీకి చెందిన పది సంవత్సరాల వయసు గల బాబు క్రాంతి కిరణ్ తల సేమియా వ్యాధితో బాధపడుతూ నీరజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ బాబుకి తల సేమియా ఉండటం వలన ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తాన్ని ఎక్కించుకోవాల్సిన పరిస్థితి. బాబుకి రక్త పరిమాణం తగ్గిపోయి రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. రక్తం కోసం గతం మూడు రోజుల నుండి వెతుకుతున్న కూడా దొరకక మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించగా వెంటనే భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ వెంటనే స్పందించి స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు ఏ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి బాబును ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ ఈ బాబుకు 15 రోజులకు ఒకసారి రక్తాన్ని సమకూరుస్తున్న మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. ఈ ఏజెన్సీలో తల సేమియా ,సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని కొన్నిసార్లు రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని కావున యువత విద్యార్థులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ నిచ్చేది రక్తదానం మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల.మురళి సభ్యులు బూరం.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన చల్లా నరసింహారెడ్డి

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి
ప్రజా గొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై11 (చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి అర్బన్ ఫినాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఛార్జ్ తీసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తన పైన నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తెలిపారు.

# ఓజో పరిశ్రమలో అర్ధరాత్రి మంటలు

## / కంపనిలో సరైన రక్షణ వసతులు లేక ఈ ఘటన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో ఓజో పరిశ్రమలో అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగడం వలన చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురి అయినారు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పడం జరిగింది. ఈ సంఘటన విషయం తెలుసుకున్న సమాచార హక్కు రక్షణ చట్టం -2005 జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ మాట్లాడుతూ ఇలాంటి పరిశ్రమలను ఊరి చివరలో నెలకొల్పాలని ఇళ్ల మధ్యలో ఉండడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని రాత్రి సమయంలో దుర్వాసన వస్తుందని కంపెనీలో సరియైన వసతులకు కల్పించకుండా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రసాయనాలను భూమిలోకి వదలకుండా ఫైర్ సేఫ్టీ పాటించని కంపెనీలపై శాఖపరమైన చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు.

# ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం.

టి జె యు జిల్లా అధ్యక్షులుఎం డి. షానూర్ యాదాద్రి భువనగిరి , జులై 11 ప్రజా గొంతుక ప్రతినిధిహైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ అన్నారు . విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి, వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజఫసివుద్దీన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రదర్శనలు, ధర్నాలను జయప్రదం చేయండి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు.....
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్






మధిర మాస్ లైన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో గోకినపల్లి వెంకటేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఈనెల 22వ తారీఖున తహసిల్దార్ కార్యాలయాల ముందు ఈనెల 29వ తారీఖున కలెక్టరేట్ల ముందు జరిగే ప్రదర్శనలు ధర్నాలను జయప్రదం చేయాలని రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు ఇల్లులు ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కార కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని వారికి తక్షణమే వాటిని మంజూరు చేయాలని కోరుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా,జులై 22న తహసిల్దార్ ఆఫీసులు 29న కలెక్టర్ ఆఫీసు ముందు జరిగే ధర్నా ప్రదర్శనలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన?మ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మధిరలో కామ్రేడ్ ధర్మన్న కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గోకినే పల్లి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని, రైతాంగ రుణాలను రద్దు చేయాలని,కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జూలై,ఆగస్టు నెలల్లోనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవ సాగుదారులందరికి రైతు భరోసా అందాలని, 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి, పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవనభృతిని వెంటనే అమలు చేయాలని, జీవన వ్యయానికి అనుగుణంగా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భ వన నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత,కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలనిఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని పో డు సాగుదారులందరికి పట్టాలను,సాగు హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులు మధిరలో( కామ్రేడ్స్ బాసాటి ఆనందరావు, షేక్ మదర్,పి ఆంజనేయులు నగర్) స్థానిక భర్తక సంఘం భవనంలో 150 మంది ప్రతినిధులతో జరుగుతున్నాయని, ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని, పట్టణంలో పుర ప్రముఖులు ప్రజలు వ్యాపార వర్గాలు ఆర్థికంగా హార్దికంగా సహకరించి, జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ కులం మతం అంశంపై మాట్లాడతారని, సమాజము అంశంపై ఎం హన్మేష్, సమాజం సోషల్ మీడియా అంశంపై ప్రముఖ జర్నలిస్టు రాయల నాగవర్ధన్, యువకిశోరాలు అంశంపై కొత్తపల్లి రవి, యువజన కర్తవ్యాలు కేఎస్ ప్రదీప్, భవిష్యత్తు కార్యాచరణ అంశంపై వి అజయ్ క్లాసులు బోధిస్తారని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివైపుల్లయ్య, వైరా డివిజన కార్యదర్శి కే అర్జున్ రావు,వైరా మధిర మండలాల కార్యదర్శి ఎలదండి బాబు, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి.



ప్రజా గొంతుక న్యూస్/కాల్వ శ్రీరాంపూర్

ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కోరారు. గురువారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో జరిగిన ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఎం షేక్ మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి, సమన్వయంతో పని చేస్తూ ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. చదువులో వెనకబడిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైతే వారికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ జిల్లాను అగ్రభాగాన నిలపాలని ఆయన కోరారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్ సునీత, సత్య లక్ష్మి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





గురువారం రోజున సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని పూసాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఎంఓఎంబి 42 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన పాఠశాల నాలుగు గదులను, పాత భవన మరమ్మత్తులు చేసిన భవనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామీణ పాఠశాలల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరుస్తున్నారని, వాష్ రూమ్ లతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టి 200 రోజులు అవుతుందని వంద రోజులు ఎన్నికల కోడ్ అమలులో ఉండగా 100 రోజుల పాలనలో 35 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి దే అన్నారు. 11 వేల డి ఎస్ సి ఉద్యోగాల నియామకాలను జారీ చేశారని అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని కేటీఆర్, హరీష్ రావు లు కృత్రిమ ఉద్యమాన్ని సృష్టించి విద్యార్థులను రెచ్చగొడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడిందని నియామకాలను జారీ చేస్తూ మరోపక్క కోర్టులను ఆశిస్తూ విద్యార్థుల జీవితాన్ని రోడ్డు పాలు చేసిన ఘనత గత ప్రభుత్వము దే అన్నారు. 10 సంవత్సరాలు ఎలాంటి నియామకాలు చేపట్టకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షల ద్వారా లక్షలాదిమంది యువతను రోడ్ల పై వేసిందని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పరచడంలో వైఫల్యం చెందారని, లక్షలాదిమంది విద్యార్థులు కష్టపడి చదువుకొని టివిషన్ లకు పోయి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఉద్యోగాలకు లభిస్తాయని ఆశతో ఎదురు చూస్తుంటే, వారి ఆశలను అడియాశలు చేశారని ఆరోపించారు. కొంత మంది ని ప్రజలు చీకొట్టిన వారికి బుద్ధి రావడం లేదని అన్నారు. ఢిల్లీలో బిజెపి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వారిపై ఉన్న కేసులను ఎత్తి వేసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో ఉన్న 2 లక్షల ఉద్యోగాలను దశలవారీగా నియామకం చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 100 రోజుల అభివృద్ధినీ చూసి ప్రతిపక్షాలకు కండ్లు మండుతున్నాయని అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే విషయంలో కట్టుబడి ఉన్నామని, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని ఐదు సంవత్సరాల కాలంలో పెద్దపల్లినీ అభివృద్ధి పరుస్తూ బైపాస్ రోడ్డు ఏర్పాటు చేసి సుల్తానాబాద్ ను అభివృద్ధి పదములోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, అంతటి అన్నయ్య గౌడ్, దన్ నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, ముత్యాల రవీందర్, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, సిద్ధ తిరుపతి, కుమార్ కిషోర్, గాదాసు రవీందర్, దున్నపోతుల రాజయ్య, మహ్మద్ రఫీక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...



ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి :జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు.

గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ మీదుగా తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. అంతర అనే ఇంజెక్షన్ మహిళలు తీసుకుంటే 3 నెలల వరకు పిల్లలు పుట్టే అవకాశం ఉండదని, దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఈ ఇంజక్షన్లు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు వీటిని వినియోగించుకోవాలని డీఎంహెచ్ఓ తెలిపారు. పిల్లలు పుట్టకుండా మగవారికి ఎన్.ఎస్.వి. ఆపరేషన్లను ఎన్టిపిసి ధన్వంత్రి ఆసుపత్రి ద్వారా మన జిల్లాలో నిర్వహిస్తున్నామని, ఆడవాళ్లకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పిల్లలు పుట్టకుండా ట్యూబెక్టమి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. తాత్కాలికంగా పిల్లలు పుట్టకుండా నిరోద్ , ఐ పిల్ వాడకం పద్ధతులు ఉన్నాయని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి వి.వాణిశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, ఎం.ఎల్.హెచ్.పి లు డాక్టర్ అభినయ్, డాక్టర్ కీర్తన, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఓ టి.రాజేశం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రతి వారం కాంప్లెక్స్ లోని 3 పాఠశాలలను తనిఖీ చేయాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్యపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి వారం కాంప్లెక్స్ పరిధిలో కనీసం 3 పాఠశాలలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు పాఠశాలలో కనీసం హాఫ్ డే ఉండాలని, పాఠ్యాంశాల బోధన వినాలని, పాఠశాలకు మంచి ఉపయోగకరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, దీనికి అనుసరించాల్సిన విధానం గురించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలను ఎప్పటికప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వం పెంపొందించే విధంగా నీతి కథలు, మోరల్ స్టడీస్ బోధించాలని, విద్యార్థుల ప్రమాణాలు పెరిగేలా చూడాలని అన్నారు. విద్యా సంవత్సరం ముగిసే నాటికి మన పాఠశాలలో ఉన్న విద్యార్థుల్లో కనీసం 90 శాతం మంది విద్యార్థులు విద్యా ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా మనమంతా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి నెల 3వ తారీఖు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల పురోగతిపై చర్చించాలని, ఈ సమావేశాల మినిట్స్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వరి సాగు విధానాలపై అవగాహనా కార్యక్రమం.



మనోహరాబాద్ 11జూలై(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతోజిగూడ గ్రామంలో రైతులకు వరిసాగు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఐటీసీ-ఎంఎస్కే వారి ఆర్థిక సహకారంతో మైరాడ ఎంజీఓలు కొత్త వ్యవసాయ విధానంలో భాగంగా డైరెక్ట్ సీడ్ రైస్ పద్ధతిపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.దీని ద్వారా ఆలస్యమైన వర్షాలు,కూలీల కొరత పరిష్కారమవుతుందని,అలాగే రైతులపై కూలీల భారం తగ్గుతుందని.నీటి అవసరాలను తగ్గిస్తుందని వారు రైతులకు తెలిపారు.చెరువు కట్ట పునరుద్ధరన పనులను పర్యవీక్షించారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ-ఎంఎస్కే అధికారులు విజయవర్ధన్ రెడ్డి,మంజునాథ్,జయప్రకాశ్,మైరాడ ఎన్జీఓ ప్రతినిదులు,గ్రామ రైతులు బాబు,మహేష్,వెంకటేష్,ఇతరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్ వాయు

## రిక్రూట్మెంట్ ఎంపిక పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి ...



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు రిక్రూట్మెంట్ ఎంపిక పరీక్షకు జూలై 28 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అవివాహిత భారతీయ స్త్రీ,పురుషుల కోసం అగ్నివీర్ వాయు రిజిస్ట్రేషన్ ఆధారిత రిక్రూట్మెంట్ ఎంపిక పరీక్ష నిర్వహిస్తుందని, అభ్యర్థులు 2004 జూలై 3 నుంచి 2008 జనవరి 3 మధ్యలో జన్మించి ఉండాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు జూలై 28 రాత్రి 11 గంటల లోగా %ష్ట్రజూం://ఖఽస్త్రఅఱఅజూఫ్ష్ట్రఝుఎబ.ఎఝుఎ.ఱఅ% అనే వెబ్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.రిక్రూట్మెంట్ ఎంపిక పరీక్షకు సంబంధించి విద్యార్హతలు, వైద్య ప్రమాణాలు, ఇతర పూర్తి వివరాల కోసం %ష్ట్రజూం://ఖఽస్త్రఅఱఅజూఫ్ష్ట్రఝుఎబ.ఎఝుఎ.ఱఅ% వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతుల సౌకర్యార్థం చెరువు మరమ్మత్తులు.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్





రైతులకు సక్రమంగా నీరు అందించేందుకు చెరువు మత్తడి మరమ్మత్తులకు కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం రోజున సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి గ్రామంలోని చెరువును రైతుల కోరిక మేరకు రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, గర్రెపల్లి చెరువు నుండి నీరు లీక్ అవుతోందని రైతులు సూచించిన దృష్ట్యా మైనర్ ఇరిగేషన్ చెరువు కట్టను అభివృద్ధి పరిచి మత్తడి వద్ద నీరు వృధా పోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి సిసి నిర్మాణం చేపడతామని అన్నారు. త్వరలో సాంబయ్యపల్లి గొల్లపల్లి నుండి గర్రెపల్లి వరకు చెరువు కట్టను అభివృద్ధిపరిచి అద్భుతమైన బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలు రాకపోకలు సాగించే విధంగా దశలవారీగా నిధులు కేటాయించి పనులు చేపడతామని సూచించారు. రాకపోకలు సాగించే విధంగా కట్టను అభివృద్ధి పరిచి రైతులకు నీరును సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు గతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు చెరువు కట్టను పర్యటగా కేంద్రంగా మలుస్తామని అభివృద్ధి పరుస్తామని ఊకదంపుడు ప్రచారాలు చేశారని, కేవలం ఓట్ల కోసం ప్రచారాలు చేసి అభివృద్ధిని మరిచారని పేర్కొన్నారు. అభివృద్ధి పరచడమే ద్యేయంగా పనిచేస్తామని రానున్న రోజుల్లో అద్భుతంగా రహదారులు ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం చర్యలు తీసుకుంటామన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఎస్ఈ ,ఈఈ, డిఈ ,ఏఈ ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్, పులి అనూష, ఇరిగేషన్ శాఖ అధికారులు ,రైతులు, పలువురు పాల్గొన్నారు.

# పి వై ఎల్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ
ప్రజా గొంతుక జూలై 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



జూలై 13,14 తేదీలలో మధిర పట్టణంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ యువతకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ప్రపంచ దేశాలలోనే అత్యధికంగా యువ సంపద కలిగిన దేశం భారతదేశం.కానీ యువశక్తిని పాలకులు సద్వినియోగం చేసుకోవడం లేదు.మద్యం,డ్రగ్స్,గంజాయి తదితర మత్తులో ఉండేలా యువతను నిర్వీర్యం చేస్తున్నారు.దీనికి తోడు కుల,మతాల మంటలో యువతే సమిధలై పోతున్నారు.యువతను సక్రమార్గంలో నడపాల్సిన పాలకులే దీనికి ఆజ్యం పోస్తున్నారు.ఈ పోకడకు చెక్ పెట్టాల్సిన బాధ్యత మనందరిపై వున్నది.యువతలో పెడధోరణులు తొలగింపచేసి,ప్రశ్నించే చైతన్యాన్ని రగిలించడం,దేశభక్తిని పెంపొందించడంలో ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.అలాగే యువత నిత్యం ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నది.ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని,ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహించిందని.ప్రభుత్వ హాస్పటల్స్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలని దశల వారీ కార్యక్రమాలు పోరాటాలు చేసిందని.రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని సన్న బియ్యాన్ని ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని,గ్యాస్ 500 రూ లకే సబ్సిడి ద్వారా అందించాలనీ అలాగే బెల్టు షాపులను నియంత్రించాలని,పబ్జి గేమ్స్ నిషేదించాలని, బస్టాండ్,రైల్వే స్టేషన్ పార్కింగ్లలో ఇష్టా రాజ్యంగా వసూళ్ళు చేస్తున్న ఫీజుల దోపిడీపై తదితర సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ.యువతలో ప్రశ్నించే చైతన్యం,శాస్త్రీయ దృక్పదం కల్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి 150 మంది ప్రతినిధులతో పి వై ఎల్ విద్యా వైజ్ఞానిక తరగతులను రాష్ట్ర స్థాయిలో జూలై 13,14,తేదీలలో ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో నిర్వహిస్తున్నాము.ఈ తరగతులకు యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## టీపీసీసీ ఉపాధ్యక్షుడుని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్, కార్పొరేటర్లు



ప్రజాగొంతుక న్యూస్, జులై 11, జవహర్ నగర్.

మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్లు కుతాడి సాయి బల్లి శ్రీను, శారద మనోధర్ లావణ్య సతీష్ కలిసి సాలువ కప్పి సన్మానించడం జరిగింది.

# ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన భారతీయ జనతా యువమోర్చా చౌటుప్పల్ శాఖ.కంద్ర హెూం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులతో కలిసి బర్త్డే కేకును బాలలతో కట్ చేయించి ప్రయాణికులతో కలిసి సంబరాలు నిర్వహించనైనది.అనంతరం బీజేవైఎం అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల సందర్భంగా అందరికి స్వీట్లు,కేకు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమములో భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు పబ్బు వంశీ గౌడ్ తో పాటు మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా కార్యదర్శి భత్తుల జంగయ్య,గుజ్జుల సురేందర్రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు, ఉబ్బు బుచ్చయ్య చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేశం చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి నాయకులు కట్ట కృష్ణ ఛీకూరి వెంకటేష్ పబ్బతి శేఖర్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంతటి నరేష్ బీజేవైఎం మండల కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ సంతోష్ నవీన్ సన్నీ అంతటి శివ మారగోని దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడమే కాదు వాటిని బాధ్యతయుతంగా పెంచే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి



/కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మొక్కలు నాటడమే కాదు వాటిని బాధ్యతాయుతంగా పెంచే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం మునుగోడు లో జరిగిన వన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో పాఠశాలలో ఉన్న సమస్యలను గౌరవ శాసనసభ్యులు అడిగి తెలుసుకున్నారు. మూత్రశాలలు ఇబ్బందిగా ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు గౌరవ శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లగా,అక్కడే అధికారులతో మాట్లాడి నాలుగు ఐదు రోజుల్లో విద్యార్థులకు విద్యార్థినులకు వేరువేరుగా మూత్ర శాలలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని విద్యార్థిని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# మద్యం సేవించి వ్యక్తి మృతి



రెవల్లి:- కోనేరు పోశన్న %ం/శీ% ఎల్లయ్య, వయస్సు: 52 సంవత్సరాలు, కులం: యెరుకలి, చీర్కపల్లి గ్రామం అతను మరియు గొల్లపల్లి గ్రామస్థుడు కలిమొల్ల సూరయ్య ఇద్దరు కలిసి 09.07.2024 రాత్రి 08:00 గంటలకు, కుందేళ్ళ వేటకు వెళ్లారు . మరుసటి రోజు ఇద్దరు కలిసి తల్పునూర్ తాండకు వెళ్ళి సారాయి తాగి చెన్నారం శివారులో మళ్ళీ వేటకు వెళ్లారు ఆ తరువాత పోషన్న కు మత్తు ఎక్కువ అయ్యి అక్కడే పడుకోవటం తో సూరయ్య ఒక్కడే ఇంటికి తిరిగి వచ్చాడు, అతని కోసం పోషన్న కొడుకు ఎల్లస్వామి గొల్లపల్లి మరియు చెన్నారం గ్రామ శివారులో వెతుకుతుండగా ఈ రోజు 11.07.2024 ఉదయం 07:30 గంటలకు చెన్నారం గ్రామ శివారులో గల చంద్ర గుట్ట సమీపంలోని పోషన్న చనిపోయిన స్థితి లో కనిపించాడు. ఇట్టి విషయం పై ఎల్లస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తుండగా విచారణలో పోశయ్య ఈరోజు తెల్లవారుజాము సమయంలో అదే మత్తులో ఇంటికి వెళ్దామని లేవడంతో మత్తు ఎక్కువగా ఉండడంతో బోర్ల పడి పడి చనిపోయినట్లుగా తెలిసింది అనంతరం పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు

## భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి :





సింగరేణి, ఎన్టిపిసి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి ఆర్జి1, ఆర్జి 2, ఆర్జి 3, ఎన్టిపిసి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎన్టిపిసి ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 యాష్ డైక్ నిర్మాణం కోసం అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామం వద్ద అవసరమైన 606 ఎకరాల భూ సేకరణ కోసం ప్రిలిమినరీ ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేసి , నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఎస్.టి.పి.పి. స్టేజ్ 2 పైప్ లైన్ కారిడార్ ఏర్పాటు కోసం రామగుండం మండలం మల్యాలపల్లి గ్రామం, అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలో 45 ఎకరాల భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు ఎన్టిపిసి సంస్థ సేకరించిన 9543 ఎకరాల 10 గుంటల భూముల మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేసి ధరణి పోర్టల్ లో రికార్డులను అప్ డేట్ చేయాలని అన్నారు. సింగరేణి ఆర్జి 1,ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలోని పెండింగ్ భూ సేకరణకు సంబంధించి సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సర్వేయర్లను ఆదేశించారు. ఆర్జి 1 పరిధిలో ముంపు గ్రామమైన సింగిరెడ్డిపల్లి ఆర్ అండ్ ఆర్ ప్రక్రియ పూర్తి అవుతున్న నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఆర్జీ 3 పరిధిలో ఉన్న బుధవారంపేట, రత్నాపూర్, అక్కెపల్లి, లద్నాపూర్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ స్థితిగతులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, సింగరేణి, ఎన్టీపీసీ, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయ వాదులు...



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా :

కేసు విషయంలో క్లైంట్ తరుపున మాట్లాడడానికి వెళ్లిన న్యాయవాది పై సిద్దిపేట టూ టౌన్ ఏఎస్ఐ దాడి చేసిన సంఘటనలో న్యాయవాదికి న్యాయం చేయాలంటూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి రఘువీర్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం న్యాయ వాదులు తమ విధులను బహిష్కరించారు. జిల్లా కోర్టు ఆవరణలో పోర్టకో ముందు పెద్ద ఎత్తున నిరసలు చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ బాధితుడి తరుపున ఫిర్యాదు చేయడానికి న్యాయవాది వస్తే వారి ఫిర్యాదును పట్టించుకోకపోగా విధులకు ఆటంకం కలిగించాడంటూ బాధిత న్యాయవాదిపైనే తప్పుడు కేసులు నమోదు చేయడం పోలీసుల తీరును తెలియజేస్తుందన్నారు. న్యాయవాది ఎం రవి కుమార్ పై అక్రమంగా దాడి చేసిన ఏఎస్ఐ ఉమారెడ్డి ని సస్పెండ్ చేయాలని, సి ఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సుంకె దేవా కిషన్, బెజ్జంకి శ్రీకాంత్, పస్తం అంజనేయులు, సీనియర్ న్యాయవాదులు డి మల్లయ్య, ఆర్ దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్ రావు, కొత్త ప్రకాశ్, టి శ్రీనివాస్, శ్రీధర్ రావు, ఎస్ శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి న్యాయం కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం...



బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష
ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పెద్దపల్లి ప్రభుత్వ దావకానలో ప్రమాదానికి గురై సెప్టిక్ ట్యాంక్ సంపులో పడి మృతి చెందిన జాన్ వెస్లీ కుటుంబానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను దాసరి ఉష కోరారు పెద్దపల్లి దావఖానాలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు పారిశుద్ధ నిర్వహణ కరెంటు లాంటి తక్షణ కర్తవ్యాలుగా స్వీకరించి పనులు చేయించాలని తెలిపారు డాక్టర్లు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జాన్ వెస్లీ మృతి చెందాడని మృతుని కుటుంబానికి నష్టపరిహారంగా పది లక్షల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని దాసరి ఉష కలెక్టర్ ను కోరారు. ప్రమాదంపై పూర్తి దర్యాప్తు చేయించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ లోపెద్దపల్లి కౌన్సిలర్లు వీరబోయిన శ్రీనివాస్ రెవెల్లి స్వామి చిన్నకల్వల ఎంపీటీసీ గుర్రం సంపత్ ఎండి ఖదీర్ మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి నాయకులు తాళ్లపల్లి అంజయ్య సాయి వంశీ పల్లె రాకేష్ ,పందిళ్ళ యూత్ అధ్యక్షుడు దరుముల రవి,కొత్తూరు రాజు, ఇల్లందుల ప్రశాంత్, ఇల్లందుల రాజకుమార్,తదితరులు ఉన్నారు

## జమ్మికుంటలో ఘనంగా కేంద్ర హెూం సహాయక మంత్రి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవ వేడుకలు జమ్మికుంట పట్టణం అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో కేక్ కటింగ్ చేయడం జరిగినది కొత్తపెల్లి స్పందన అనాధ ఆశ్రమం లో పండ్ల పంపిణీ ఆభాది జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ లో పండ్ల పంపిణీ ఘనంగా జరిగాయి. బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మలేష్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా నుండి కో-ఆపరేటర్ డైరెక్టర్ గా కరీంనగర్ కార్పొరేటర్ గా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా కేంద్రం హెూంశాఖ సహాయ మంత్రిగా అట్లడుగుల ప్రజానీకానికి నుండి వచ్చిన నాయకుడు బండి సంజయ్ కుమార్ గారు వారికి ఆ మహాశక్తి అమ్మవారి దీవెనలు ఎల్లవేళల ఉండాలని అష్ట ఐశ్వర్యాలతో భోగభాగాలతో రానున్న రోజులలో ఉన్నంత స్థానంలో ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ శీలం శ్రీనివాస్ కోరే రవీందర్ పల్లపు రవి ఠాగూర్ రాజేష్ మోతే స్వామి అప్పం మధు యాదవ్ ఎదుల పురం అశోక్ ఇటికల స్వరూప తూడి రవిచంద్ర రెడ్డి కైలాస కోటి గణేష్ కొమ్ము అశోక్ రావుల శ్రీనివాస్ ఠాగూర్ రాకేష్ మోడెం రాజు గిరవేణి విజేందర్ కొండ్లె నాగేష్ పత్తి జనార్దన్ రెడ్డి బూరుగుపల్లి రామ్ ఊడుగుల రవికుమార్ రాచపల్లి ప్రశాంత్ శీలం జయప్రకాష్ ఎర్ర వెంకటేష్ నాగపూర్ విజయ్ ముకుంద సుధాకర్ అప్పల రవీందర్ కన్నె బోయిన బద్రి ఉడుగుల మహేందర్ వీణవంక శివ యాంసాని సమ్మయ్య తాళ్ల పెల్లి తిరుపతి పోలు వెంకటేష్ మంతిని అశోక్ రాపర్తి అఖిల్ కనుమల లక్ష్మి కొండ్ర సులోచన %ూ% సృజన కేశ సరూప బొజ్జ శరత్ మురికి మహేష్ %ూ% రామస్వామి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరం


ప్రజాగొంతుక //భీమదేవరపల్లి
రక్త దానం మహా దానం... బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పృథ్వీరాజ్ గౌడ్..
..హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి లో రక్త దాన కార్యక్రమం..





కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజాయ్ కుమార్ జన్మదిన సందర్బంగా బిజెపి మండల అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ రక్త దాన కార్యక్రమం చెయ్యడం జరిగింది. నియోజకవర్గ స్థాయి లో నాయకులు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మరియు సిద్ధిపేట్ జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రభారీ గుజ్జా సత్యనారాయణ రావు, హుస్నాబాద్ నియోజకవర్గం మండల అధ్యక్షులు, జిల్లా రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## చార్టెడ్ అకౌంట్ ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన రామాజీపేట విద్యార్థిని




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన అంబల్ల రాజరెడ్డి- సులోచన దంపతుల కుమార్తె అంబల్ల అర్చన చార్టెడ్ అకౌంట్(%జూ%) లో ఉత్తమ శ్రేణి లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచింది. అర్చన చిన్నప్పటినుండే చదువులో చురుకుగా ఉంటూ విద్యలో రాణిస్తూ ఉన్నది. రాయికల్ కేరళ విద్యాలయంలో విద్యను ప్రారంభించి జగిత్యాల కరీంనగర్ పట్టణాలలో ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించింది. అలాగే డిగ్రీలో నిజాం కాలేజీలో క్యాంపస్ సీటు సాధించి డిగ్రీ పూర్తి చేసింది. 2016 ఉస్మానియా పీజీ ఎంట్రన్స్ టెస్ట్ లో రాష్ట్రస్థాయిలో 34వ ర్యాంక్ తో ఉస్మానియా క్యాంపస్ సీట్ సాధించి మాస్టర్ ఆఫ్ కామర్స్ లో ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. అనంతరం ఐ.సి.ఏ.ఐ. ఇండియా ఇన్స్టిట్యూట్ ద్వారా చార్టెడ్ అకౌంట్ పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా అర్చన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు గ్రామ,జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అర్చన ను గ్రామస్తులు అభినందించారు.

## జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి జన్మదిన వేడుకలు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాల్లు లంకదాసరి లావణ్య ,ఆలేటి సుశీల, ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొడం రజిత, పుష్పలత, పుల్ల రాధ, మల్లీశ్వరీ, రేణుకా, సొల్లు సునిత, స్వరూప, సునిత, కడారి తిరుమల, లక్ష్మీ, రిబ్కా ,ఖరీమా, మానస, సోల్లు హైమావతి, వీరితో పాటు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు,మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, బండారి సదానందం,ప్రవీణ్,రియాజ్, చాంద్ పాషా, ఇంద్రసేనారెడ్డి, ఐలయ్య, తిరుపతి, కిషోర్, కిరణ్ రెడ్డి, మధుకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## ఎస్సైని కలిసిన బంజారా నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




రాయికల్ నూతన ఎస్సై టి అశోక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల బంజారా నాయకులు ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాలవత్ సురేందర్ నాయక్ ఏఐబిఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ తిరుపతి నాయక్ లంబాడీల ఐక్యవేదిక రాయికల్ మండలాధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత యాదవ మహాసభ

ప్రజా గొంతుక ఓదెల :

అఖిల భారత యాదవ మహాసభ ఓదెల మండల బాడీ యూత్ కమిటీ ఆదివారం ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ పరిధిలో మండల కమిటీ వేయబడును అని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపెల్లి జిల్లా యూత్ అధ్యక్షులు ఆట్ల సాగర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున యాదవ కుల బంధువులు,యువకులు,పెద్దలు అందరూ పాల్గొని విజయవంతం చేయవలిసిందిగా కోరుకుంటున్నాము అని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన



శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు సిహెచ్ ఫణి కుమార్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో గురువారం కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ సేవా సమితి ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు చకిలం ఫణి కుమార్, సభ్యులు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామంలో ఒక పురాతన ఆలయంలో శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి వారి ఆలయ నిర్మాణం చేయుచున్నట్లు హయగ్రీవ స్వామి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 19వ తేదీ నాడు ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి ఆలయం నిర్మాణం చేసే దగ్గర నుండి చూస్తే ఎత్తైన గుట్ట ఉన్నది. ఆ గుట్ట పైన ఒక పురాతనమైన శివాలయం కలదు అందులో లలితమ్మవారిని ప్రతిష్ట చేయించాలని కోరారు. గుట్ట పైకి దారి మార్గం చేయించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆధ్యాత్మిక కేంద్రముగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ సేవా సమితి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం




గోపాల్పేట:- మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు వైద్య సిబ్బంది కలసి ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ కెవిన్ మాట్లాడుతూ అధిక జనాభా వల్ల నానా ఇబ్బందులు పడతామని. నూతన దంపతులు కుటుంబ నియంత్రాన్ని పాటించాలని కుటుంబ నియంత్రణ లేనప్పుడు అనేక గొడవలు పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటామని అధిక జనాభా వల్ల కలిగే నష్టాలను వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజలి సిహెచ్ఓ సిద్ధ గౌడ్ కౌసల్య వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి...

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
ప్రజా గొంతుక పెద్దపల్లి :







పెద్దపల్లి పట్టణాన్ని సుందరమైన పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని అలాగే అధికారులు పకడ్బందీగా పని చేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని 08 మరియు 09 వ వార్డుల్లో గురువారం స్థానిక కౌన్సిలర్లు బొంకూరి బాగ్యలక్ష్మి సురేందర్ సన్నీ, ఎరుకల కల్పన రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్లు మరియు కాలువలు, డ్రైనేజీలలో చెత్తను పడవేయకుండ ఉండాలని వార్డు ప్రజలను ఎమ్మెల్యే కోరారు. డ్రైనేజీ మరియు ఓపెన్ లాండ్ లోని చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బంది వారికి అదేశించారు. గురువారం పర్యటించిన ఎనిమిది మరియు తొమ్మిదవ వార్డులలో రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు అతి త్వరలో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 30 కోట్ల రూపాయలను మంజూరు చేశామని అనంతరం వార్డులలో వన మహెూత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. అలాగే వార్డుల ప్రజలకు ఇంటింటా తిరిగి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణంలోని 8 - 9వ వార్డులలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించడం జరిగిందని అలాగే వార్డుల ప్రజలు తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగిందని అతి త్వరలో తమ తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు అడిగిన విధంగా పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మాణం చేపడతామని తెలియజేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు. వార్డులో ఉన్న ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి మరియు కౌన్సిలర్లు దృష్టికి తీసుకురావాలని వాటిని మేము వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎ. ఈ సతీష్, మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, పట్టణ కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, ఎ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డుల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి లోపాలు రైతుకు శాపాలు...

రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి
సామజిక కార్యకర్త జీలకుంట
ప్రజా గొంతుక పెద్దపల్లి :



హలాలు పట్టి పొలాలు దున్నే రైతుకు ఎన్నెన్నో కష్టాలు !!సాగు కష్టాలకు తోడు భూమి యాజమాన్య సమస్యలు సైతం తోడై రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఒక రైతుకు వరి శిక్ష.. మరో రైతు నెత్తిన పత్తి కత్తి.. ఇంకో రైతుకు నిలువెల్లా కూర గాయాలు.. మరో రైతుకు భారంగా వేరుశనగ ..ఘోరంగా ఉల్లి.. చేదుగా చెరుకు.. ఇలా ఏ రైతును చూసినా కష్టమే..సాగు నష్టమే.. !! దీనికి తోడు తన భూమిపై తనకే హక్కు లేని మాయదారి విచిత్ర పరిస్థితి. హక్కుల పోరాటంలో ఆగి పోయిన రైతు గుండెలు ఎన్నో...సకల భూ సమస్యలకు సర్వరోగ నివారిణిగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ సమస్యల కేంద్రంగా మారింది. ధరణి పోర్టల్ ఎంతోమంది రైతులకు ప్రయోజనకరంగా ఉన్నప్పటికి.. కొంతమంది రైతుల పాలిట శాపంగా మారింది...22 లక్షల మంది రైతులు దీని బాధితులుగా ఉన్నారంటే పరిస్థితి ఏంటో అర్థం అవుతుంది .ధరణి లోపాలు శాపాలుగా మారి రైతుల పాలిట యమపాశాలుగా మారు తున్నాయి. రైతులు తమ కన్నతల్లిలా , ప్రాణంగా ప్రేమించే భూమిని తమకు తెలియకుండానే కోల్పో తున్నారు. ధరణి లో ఉన్న సాంకేతిక లోపం కారణంగా ఎందరో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వ్యక్తి హక్కుదారుడిగా ఉన్న భూమి వేరే వ్యక్తికి పట్టా అవడం జరుగుతుంది. పట్టా పొందిన వ్యక్తులు స్వార్థానికి, అత్యాశకు పోయి మంచితనం, నైతిక విలువలు మరచి ఆ భూమి తనదే అని కబ్జా కు పాల్పడి పంచాయితీ పెడుతున్నారు. ఇలాంటి సందర్భం లో " దుడ్డు ఉన్న వాడిదే బర్రె " అన్న చందంగా వ్యవస్థ తయారైంది... ఈ పంచాయితీ తేలక ..తమ పొలం తమకి దక్కుతుందో లేదో తెలియక ఎందరో రైతన్నలు బలవంతంగా ప్రాణాలు విడుస్తున్నారు.పనే ప్రపంచంగా బ్రతికే ఒక సాధారణ నిరుపేద రైతు భూ సమస్య వస్తే సంవత్సరాల తరబడి రెవెన్యూ కార్యాలయాలు,పంచాయితీలుపోలీసులు కోర్టుల చుట్టూ తిరగగలడా? తిరిగినా సకాలంలో న్యాయం జరుగుతుందా? మరి ఇలాంటి పరిస్థితుల్లో వారికి దిక్కేది?ఇక మరణమే శరణ్యమా? అండగా నిలబడే వ్యక్తులే లేరా? అంటే సమాధానమే లేదు.రైతుల కోసమే తాము పని చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు వారికి అండగా నిలబడి వ్యవస్థలను సరిదిద్దాల్సింది పోయి అరకొర చికిత్సలతో రైతు సమస్యలను నానవేస్తున్నారు. ధరణి చుట్టూ అల్లుకున్న సమస్యలను పైపైన పరిశీలించి కాయకల్ప చికిత్సకు ఉపక్రమిస్తున్నారే గాని దీర్ఘ కాలికంగా రైతులకు శాశ్వత ప్రయోజనం జరిగే దిశగా ఆలోచించడం లేదు. ధరణి వల్ల జరిగిన పొరపాట్లను ఇప్పటివరకు సవరించలేదు.బాధిత రైతులకు జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండాలి.ధరణి సమస్యలు పరిష్కరించే అధికారం గతంలో కేవలం కలెక్టర్లకు మాత్రమే ఉండేది. అక్కడి వరకు పోలేక సమస్యలు పరిష్కరించలేక రైతన్నలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతున్న క్రమంలో ఇటీవల ఆర్డీవోలు, తహసీల్దార్లకు కూడా లాగిన్ సౌకర్యం కల్పించారు. అయినా ఇంకా ఎన్నో సమస్యలు అలానే ఉన్నాయి . ఖాతా, సర్వేనంబర్లు మిస్సింగ్, పట్టాదారు పేరులో ఫొటోల్లో తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, పట్టా, అసైన్డ్ భూములు ప్రభుత్వ భూములుగా నమోదు.. ఇలా ఎన్నో రకాల తప్పులు పరిష్కారానికి నోచుకోకుండా రైతుల పాలిట శాపాలుగా మారాయి. ధరణి పోర్టల్ వల్ల తన భూమి తనకు దక్కదు ఏమో అన్న భయంతో రైతన్న బెంబేలెత్తి పోతున్నాడు . ప్రస్తుత ప్రభుత్వం అరకొర సర్దుబాటు చర్యలతో సరిపుచ్చుకుండా రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా కృషి చేయాల్సి ఉంది. సమస్యల అధ్యయనం కోసం నిపుణులతో కమిటీ వేసి ప్రభుత్వం ఒక మంచి ప్రయత్నం చేసింది. అయితే వాటి సిఫారసులన్నిటిని అమలు చేసిరైతున్నకు భరోసా ఇచ్చేల చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఈత వనాల పెంపకంతో గౌడ కులస్తులకు జీవనోపాధి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

ఈతవనాల పెంపకంతో గ్రామంలోని గౌడ కులస్తుల జీవనోపాధి మెరుగుపడుతుందని జగిత్యాల ఆబ్కారీ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వర్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల గౌడ కులస్తుల తో కలిసి 75వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా చింతలచెరువు కట్టమీద ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు పరస్పర సహకారంతో నాటిన ఈతమొక్కలను సంరక్షించాలని కోరారు. గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ఆబ్కారీ శాఖ ఈతవనాల పెంపుకై ప్రత్యేకంగా దృష్టి సారించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆబ్కారీ ఎస్సై స్వప్న, సిబ్బంది, గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నరస గౌడ్ ఉపాధ్యక్షులు అనుపురం సత్తయ్య గౌడ్, నాయిని ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భరోసా



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పారిశుద్ధ కార్మికులకు ప్రతినెలా వేతనాలు అందేలా ప్రయత్నం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గత కొంతకాలంగా వేతనాలు రావడంలేదని ఈనెల 1 నుండి 9వ తారీకు వరకు చండూరు మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికుల ఆందోళన, పారిశుద్ధ కార్మికుల ఆందోళనను శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన స్థానిక నాయకులు, ఎమ్మెల్యే వెంటనే స్పందించి నేరుగా వచ్చి పారిశుద్ధ కార్మికులను కలుస్తానని హామీ ఇవ్వడంతో వెంటనే ఆందోళన నిర్మించిన పరిశుద్ధ కార్మికులు. గురువారం నాడు చండూరు వచ్చి పారిశుద్ధ కార్మికులను కలిసి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్న శాసనసభ్యులు.

నెలనెల వేతనాలు రావడం లేదని శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లిన పారిశుద్ధ కార్మికులు.పారిశుద్ధ కార్మికుల వేతనాల విషయాన్ని చండూరు మున్సిపల్ కమిషనర్, అధికారులతో చర్చించి మున్సిపాలిటీలో వనరులనుసమాకుర్చుకోవాలని ఆదేశించారు.దాంట్లో భాగంగానే ఇంటి పన్నులు విధిగా వసూలు చేయాలనీ సూచన చేశారు.పారిశుద్ధ కార్మికులకు ప్రతినెలా వేతనాలు వచ్చే విదంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## రైలు ప్రమాదంలో

## మాజీ సింగరేణి కార్మిక మృతి

ప్రజా గొంతుక పెద్దపల్లి :



ప్రమాదవశాత్తు రైలు ఢీకొని సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మరణించిన ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పెద్దపల్లి నుండి ఓదెల వెళ్లేందుకు పెద్దపల్లి రైల్వే స్టేషన్లో ఒకటో నెంబర్ ప్లాట్ఫారం నుండి రెండో నెంబర్ ప్లాట్ ఫామ్ వైపు రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందాడని. పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామం నివాసి సింగరేణి విశ్రాంత కార్మికుడు రామినేని శంకరయ్య (68) గా గుర్తించారు. రామినేని శంకరయ్య సింగరేణి కాలరీస్ కంపెనీ లో

గోలేటి 1 , గొలేటి 1%ా% లో ట్రామర్ గా విధులు నిర్వహించి ఇటీవల పదవి విరమణ పొందారు. మృతుడు సగ్రామమైన ఓదెలలో స్థిరపడ్డాడు.

## రాష్ట్రస్థాయి బాలికల ఫుట్బాల్

## పోటీల్లో ఎంపికైన విద్యార్థినిలు



గోపాలపేట: – రాష్ట్రస్థాయి బాలికల ఫుట్బాల్ సబ్ జూనియర్ పోటీలో పాల్గొని గోపాలపేట్ జెడ్.పి.ఎచ్.ఎస్ విద్యార్థినిలు ఎంపికైనరు మండలనీకి చెందిన ఎం మాధవి ఎన్ లావణ్య కే శైలజ ఎం లోకేశ్వరి కే స్వరూప ఈనెల ఏడవ తేదీ నాడు వనపర్తి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెబ్బేరులో సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది అత్యంత ప్రతిభ కనబరిచిన పాఠశాల క్రీడాకారిణులను ఎంపిక చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థినులను ప్రతిభావంతంగా తీర్చిదిద్దిన పిడి సురేందర్ రెడ్డి గారు, కోచ్ సందీప్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు టీ రమాకాంత్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు మరింత అభివృద్ధి సాధించాలని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందిచారు

## కుటుంబ నియంత్రణ పాటిద్దాం, ఆరోగ్యంగా జీవిద్దాం::
## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య




ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 11:ప్రపంచ జనాభా దినోత్సవం పురస్క రించుకొని, స్థానిక జిల్లా వైద్యశాల యందు ప్రోగ్రాం ఆఫీసర్స్ మరియు వైద్య సిబ్బందిచే ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జండా ఊపి ప్రారంభించారు.అనంతరము ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము సమావేశ మందిరంలో ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్, మరియు వైద్య సిబ్బంది చే సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరము ఒక థీమ్ వెలువడటం జరుగుతుందని, ఈ సంవత్సరము థీమ్,సరైన సమయంలో గర్భధారణ మరియు గర్భంల మధ్య అంతరము ,తల్లి బిడ్డలకు క్షేమదాయకం అని తెలిపారు.ప్రస్తుతము ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లు దాటిందని, భారత దేశ జనాభా 144 కోట్లు దాటిందని తెలిపార ప్రపంచ జనాభా పెరుగుదలపై మాట్లాడుతూ, ప్రపంచంలో మొదటగా ,జనాభాను అరికట్టాలని,మాల్త స్ శాస్త్రవేత్త రూపొందించిన సిద్ధాంతము జనాభా అనునది విపరీతంగా పెరుగుతున్నది కనుక జనాభాను అరికట్టాలని, కుటుంబ నియంత్రణ పాటించాలని తెలిపారు. అధిక జనాభా వలన వనరులు తగ్గిపోతుంటాయని, ఆహార ధాన్యం కొరత ఏర్పడుతుందని, నివసించేందుకు గృహ సౌకర్యము లాంటివి కరువవుతాయని, త్రాగునీరు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. దానికై వివాహము నిర్ణీత వయసులోనే చేసుకోవాలని, తక్కువ వయసులో వివాహాలను అరికట్టాలని కోరారు. అధిక జనాభా వలన అనేకమైన అనర్థాలు కలుగుతాయని, కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రతి కుటుంబం పాటించాలని విజ్ఞప్తి చేశారు.2024లో భారతదేశంలోని సంతానోత్పత్తి రేటు ప్రతి స్త్రీకి 2.1 జననాలుగా ఉందని తెలిపారు. ఇది రాను రాను దీన్ని తగ్గించాలని కోరారు. కుటుంబం నియంత్రణ పద్ధతులలో తాత్కాలిక పద్ధతులను ఉపయోగించా లని, బిడ్డ బిడ్డకు మధ్యన దూరం ఉండేలా చూడాలని, దానికై తాత్కాలిక పద్ధతులు స్త్రీలకు నోటి మాత్రలు, అంతర వంటి ఇంజక్షన్లు ఉన్నాయని,పురుషులకు నిరోదులు వాడాలని తెలిపారు.తాత్కాలిక పద్ధతులు వాడటం వలన స్త్రీల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగిన తర్వాత శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు అవలంబించాలని, అవి స్త్రీలకు టూబెక్టమీ , డబుల్ పంచర్ లాప్రోస్కోపిక్ పద్ధతులు. పురుషులకు వేసక్టమీ ,ఎన్ ఎస్ వి పద్ధతులు ఉన్నాయని తెలిపారు. పరిమిత కుటుంబం వలన పిల్లలకు మంచి ఆహారము చదువు మొదలగు సౌకర్యాలు అందుతాయని వాటి వలన పిల్లలు ప్రయోజకులు అవుతారని, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మింపబడుతుందని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణకు స్త్రీలను కాకుండా, పురుషులను ప్రోత్సహించాలని పురుషులకు సులువైన ఆపరేషన్ వేసక్టమీ ఆపరేషన్ చేయించాలని దానివల్ల స్త్రీల ఆరోగ్యాన్ని రక్షించిన వాళ్ళమవుతామని తెలిపారు.ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ,చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని, పరిమిత కుటుంబంతో అనేకమైన లాభాలు ఉంటాయని తెలిపారు. అనంతరము కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన వారికి ,బహుమతి ప్రధానము మరియు ప్రశంసా పత్రము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ద్వారా అందజేయడం జరిగింది.ఇందులో డాక్టర్ సుయేషా బెస్ట్ సర్జన్ జిల్లా ఆసుపత్రి ములుగు, చైతన్య నర్సింగ్ ఆఫీసర్ బెస్ట్ అసిస్టెంట్, జిల్లా ఆసుపత్రి ములుగు ,గంగా సూపర్వైజర్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంగపేట,స్వప్న ఎంపీహెచ్ఏ ఫిమేల్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వెంకటాపూర్ ములుగు, కనక లక్ష్మీ ఎంపీహెచ్ ఏ ఫిమేల్ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వెంకటాపూర్ ములుగు, శోభా ఆశ బెస్ట్ మోటివేటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ ములుగు గారికి అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, జిల్లా కార్యాలయ సిబ్బంది,డెమో తిరుపతయ్య ,హెల్త్ ఎడ్యుకేటర్లు సంపత్, భాస్కర్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి వచ్చిన సూపర్వైజర్స్ సిబ్బంది , ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ప్రమాదాలు జరగకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించిన రాయికల్ ఎస్సై




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా రాయికల్ పట్టణం నుండి ఇటిక్యాల వెళ్లే రోడ్డుకు ఉన్న వాగుకు ఇరువైపుల వున్న దిమ్మెలు ప్రమాదకరంగా ఉండడంతో రాయికల్ ఎస్సై ముందస్తు హెచ్చరికలు తెలిపే రేడియం తో పాటు వాగుకు ముందర నెమ్మదిగా వెళ్లే ఫ్లెక్సీలు రాయికల్ ఎస్ఐ టి అశోక్ ఏర్పాటు చేయించినారు.

# మేడారం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు:: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జూలై 11:మేడారం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మేడారం లోని ఐటిడిఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరం లో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి, పారిశుద్ధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మేడారం గ్రామంలో, శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం లో చేపట్టవలసిన అభివృద్ధి పనుల వివరాలు, వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు రోజుల్లో దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగు తుందని అన్నారు. ఆలయ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండాఅన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.అనంతరం కలెక్టర్ శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం, క్యూ లైన్ లు మంచే పరిసరాలు పరిశీలించారు. చిలుకలగుట్ట, జంపన్నవాగు, మ్యూజియం, కొంగలమడుగు, రెడ్డిగూడెం లను కలెక్టర్ సందర్శించి రెడ్డి గూడెం వద్దనున్న 28 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కే. సత్యాపాల్ రెడ్డి, మేడారం దేవాలయం ఈ ఓ రాజేందర్, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్లు ఎస్ ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దారు రవీందర్, ఎం పి డి ఓ, ఎంపిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్?

కాంగ్రెస్ పార్టీలో చేరనున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ నాయకులు?

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా, మునిసిపల్ చైర్మన్లు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీనాయకులు

# ఘనంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు




ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొనగా వారికి బోడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, కొండి వెంకటరెడ్డి, సాగర్ గౌడ్, కనకయ్య గౌడ్, లు శాలువలతో ఎమ్మెల్యే ను సన్మానించారు. అనంతరం కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే,పల్లా తో పోటీపడి ఫోటోలు దిగారు. కొడవటూర్ గ్రామంలో టిఆర్ఎస్ గ్రామ నాయకులు సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ,కృష్ణంరాజు,ఈదులకంటి ప్రతాపరెడ్డి, సిద్ధిరాం రెడ్డి , అజీమ్, షబ్బీర్, ,బాల్ రెడ్డి, వేణు, మధు ప్రసాద్, గోపి,యాకం, తదితరులు పాల్గొన్నారు.




# మునుగోడు నియోజకవర్గం లో మిషన్ భగీరథ నీటి సరఫరా తీరుపై అధికారులతో సమీక్ష



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడునియోజకవర్గంలోని చౌటుప్పల్ డివిజన్ పరిధిలో ఉన్న చౌటుప్పల్, నారాయణపూర్ మండలాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై మిషన్ భగీరథ అధికారులతో మునుగోడు లోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఈ సమీక్షలో ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుందా లేదా అని ఆరా తీశారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సరఫరా అవుతుందా లేదా, ప్రతి ఇంటికి ఎంత పరిమాణంలో త్రాగునీరు అందుతుంది.పాత ట్యాంకుల్లో బోరు నీళ్లు వస్తున్నాయా మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ నీళ్లనే ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నామని వేసవిలో నీటి ఎద్దడి రాకుండా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నిరంతరాయంగా నీటి సరఫరా అందించామని అధికారులు శాసనసభ్యులకు తెలిపారు.ఈ సమీక్షలో మిషన్ భగీరథ( ఇంట్రా ) అంతర్గత పనుల చౌటుప్పల్ డివిజన్ ఇంజనీర్ దీన్ దయాల్ రావు, నారాయణపూర్ ఏఈ అనూష, చౌటుప్పల్ ఏ ఈ మహేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గంగం సతీష్ రెడ్డి



ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి.బచ్చన్నపేట మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పల్లా ను కలిసి శాలువాతో సత్కరించి ,పూల బోకెను అందించారు.అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వారు ఇంకా ఎన్నెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారి సారధ్యంలో జనగామ నియోజకవర్గం అభివృద్ధి చెందబోతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా కోనేటి స్వామి , రాజు, పర్వతం మధు, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.